తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 358 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి ఆదివారం 15-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## కఠినంగా కనిపించినా..
# అభిమానమే!
### గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 14:**
"రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పా టు నందిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినంది ంచడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. దానికి తగినట్లుగా చాప్టర్‌ను రచించాలని సినీ ప్రముఖులకు సూచించారు.

శనివారం రాత్రి హైటెక్స్‌లో జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "సుమారు 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిని నిర్వహించాలని సినీ ప్రముఖులు, దిల్‌రాజు వంటివారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖులకు నా అభినందనలు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి, మీకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా, మిమ్మల్ని అభినందించాలన్న ఆలోచనతో ఈ అవార్డులను మళ్లీ పునఃప్రారంభించింది" అని రేవంత్ వివరించారు.

# ఇరాన్‌లో భారీ విధ్వంసం

**తొలిసారి ఆర్థిక మూలాలు లక్ష్యంగా ఇజ్రాయెల్**

**బుషెహర్, సౌత్‌పార్స్ చమురు క్షేత్రాలపై దాడి**

**ఇరాన్ చుట్టూ 78 ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు**

**150 టార్గెట్లపై దాడులు.. 78 మంది మృతి**



**టెల్‌అవీవ్/న్యూఢిల్లీ, జూన్ 14:**
ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో భారీ విధ్వంసం జరుగుతోంది. శనివారం తెల్లవారుజాము వరకు ఇరాన్ క్షిపణి కేంద్రాలనే లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్.. సాయంత్రం తొలిసారి ఆర్థిక మూలాలపై విరుచుకుపడింది. బుషెహర్ చమురు క్షేత్రాలు (ఇక్కడే అణు విద్యుత్తు కేంద్రం ఉంది), సౌత్ పార్స్ న్యాచురల్ గ్యాస్ క్షేత్రాలపై దాడులు చేసింది. ఆ ప్రాంతాల్లో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ తస్నీమ్ న్యూస్ పేర్కొంది. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ ఇంటికి సమీపంలోనూ క్షిపణులు పడ్డాయని వెల్లడించింది. ఐక్య రాజ్య సమితి(ఐరాస) అణు విభాగం చీఫ్ రాఫెల్ గ్రోసీ కూడా ఓ ప్రకటన ద్వారా ఇరాన్‌లోని నటాంజ్(షాహిద్ అహ్మదీ రోషన్) అణు కేంద్రం ధ్వంసమైనట్లు నిర్ధారించారు. ఇరాన్ మొత్తం తమ టార్గెట్‌లో ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించగా.. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో 9 మంది కీలక సైంటిస్టులు, 16 మంది మిలటరీ జనరళ్లను హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) వెల్లడించింది. వీరిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ముఖ్య సలహాదారు షంఖానీ, చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆఫ్ ఇరానియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మహమ్మద్ బఘేరీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ చీఫ్ గులామ్ అలీ రషీద్, ఇంటెలిజెన్స్ చీఫ్ గులామ్-అల్-మర్హాబ్, ఇస్లామిక్ రివొల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) కమాండర్ హుస్సేన్ సలామీ, ఐఆర్‌జీసీ ఎయిర్ కమాండర్ ఆమిర్ అలీ హాజీజాదే,డ్రోన్ల విభాగం కమాండర్ తాహెర్ పుర్, ఎయిర్ డిఫెన్స్ కమాండర్ దావూద్ షిహ్యాన్, క్షిపణి విభాగం కమాండర్ మహమ్మద్ బఘేరీ ఉన్నారు. దీంతో ఇరాన్ త్రివిధ దళాలు పెద్దదిక్కులను కోల్పోయినట్లయింది.

# స్ఫూర్తిదాయకంగా సుప్రీంకోర్టు తీర్పులు

**హైకోర్టు న్యాయమూర్తుల ప్రశంస**




**హైదరాబాద్, జూన్ 14:** సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక చరిత్రాత్మక తీర్పులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. 75 ఏళ్ల చరిత్రలో సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయసూత్రాలు, కీలక తీర్పులు దేశంలోని న్యాయవ్యవస్థకు మార్గదర్శనం చేస్తున్నాయని తెలిపారు. మార్వాడీ శిక్షా సమితి (ఎంఎసఎస్) లా కాలేజీ ఆధ్వర్యంలో '75 ఏళ్ల సుప్రీంకోర్టు ప్రస్థానం'పై ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి సహకారంతో సెమినార్ జరిగింది. శనివారం బేగంపేట ప్లాజా హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి. మాధవీదేవి, జస్టిస్ నందా, జస్టిస్ రాధారాణి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు. న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు ప్రసంగించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు.

# బనకచర్లపై సుప్రీంకు వెళతాం

**ఏపీ జల దోపిడీపై సర్కారులో స్పందన లేదు..**

**ఇద్దరు కేంద్ర మంత్రులూ మౌనంగా ఉన్నారు: హరీశ్**

**హైదరాబాద్, జూన్ 14:**
గోదావరి-బనకచర్ల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్ జల దోపిడీ చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. గోదావరి పరీవాహక ప్రజలతో కలిసి బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు వెళతామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును హరీశ్‌రావు వివరించారు.



కృష్ణా జలాల్లో దోపిడీ జరిగినప్పుడు కూడా ఈ ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పుడు గోదావరి జలాలపై ఏపీ అక్రమంగా టెండర్లు పిలుస్తుంటే మౌనంగా ఉందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్ మీద దృష్టి లేదని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. నాడు మహారాష్ట్రతో 2 టీఎంసీల నీటి కోసం బాబ్లీ ప్రాజెక్టుపై చంద్రబాబు పోరాటం చేశారని, నేడు 200 టీఎంసీల బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ అంతకు ఎన్ని రెట్లు పోరాటం చేయాలని ప్రశ్నించారు. ఇది 200 టీఎంసీలతో ఆగిపోదని, భవిష్యత్తులో 400 టీఎంసీలకు పెంచుకునేందుకు ఏపీ సర్కార్ కుట్ర పన్నుతోందని హరీశ్ పేర్కొన్నారు.

**కేంద్రంపై నోరు మెదపరెందుకు..?**
తెలంగాణకు 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి జలాల విషయంలో జరుగుతున్నఅన్యాయంపై ఎవరూ మాట్లాడటం లేదని హరీశ్ ధ్వజమెత్తారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. "మీ దోస్తానా కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా..? కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాకు పది రెట్లు నిధులు ఇచ్చామని చెప్పినప్పుడు కూడా మీరు ఎందుకు స్పందించరు..?" అని రేవంత్‌ను ప్రశ్నించారు. గతంలో ఎఫ్ఆర్‌బీఎం పేరు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రాకుండా కేంద్రం అడ్డంకులు సృష్టించిందని తెలిపారు. నేడు చంద్రబాబుకు బనకచర్ల ప్రాజెక్టు కోసం 50 శాతం నిధులు కేటాయించి, మిగతా 50 శాతం నిధుల కోసం రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని మినహాయించి రుణాలు పొందేలా వెసులుబాటు కల్పించిందని ధ్వజమెత్తారు. నిధుల్లో, నీటి కేటాయింపుల్లో కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంటే, రేవంత్ సర్కారు మౌనంగా ఉంటోందని విమర్శించారు. ఏపీ జల దోపిడీకి వ్యతిరేకంగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఈ ప్రాజెక్టులు నిర్మించడానికి వీల్లేదని ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

# 'ఏఐ-171' రద్దు!

**దానిస్థానంలో ఏఐ-159**

**విమాన ప్రమాద మృతులకు నివాళిగా నెంబరుకు స్వస్తి**




**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా... ఏఐ-171 విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా సంస్థ 'ఏఐ-171' నెంబరును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. తమ ప్రయాణికుల మనోభావాలను, వారి సెంటిమెంటును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఇక నుంచి అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే విమానం ఏఐ-159 నెంబరుతో అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. దీనిపై ఎయిర్ ఇండియా వర్గాలు మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా దుర్ఘటన సంభవించినప్పుడు సాధారణంగా విమాన నెంబర్లను మారుస్తారని, ఇది అంతటా జరిగే ప్రక్రియేనని తెలిపాయి. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళిగా ఏఐ-171ను ఏఐ-159గా మార్పు చేసినట్టు పేర్కొన్నాయి. అహ్మదాబాద్ ఎయిరిండియా (బోయింగ్ డ్రీమ్‌లైనర్) విమాన ప్రమాదంలో మాదిరే 27 ఏళ్ల క్రితం జరిగిన మరో విమాన ప్రమాదంలో థాయ్ గాయకుడు రువాంగ్సాక్ లోయ్‌చుషాక్ ఒక్కరే సురక్షితంగా బతికి బయట పడ్డారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో మృత్యుంజయుడైన భారత సంతతి బ్రిటన్ పౌరుడు రమేశ్ బిశ్వాస్.. తాను కూర్చున్న '11ఎ' సీటు పక్కనే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండటం వల్లే ప్రాణాలతో బయటపడ్డానని చెప్పారు. 1998 డిసెంబర్ 11న దక్షిణ థాయిలాండ్‌లో ల్యాండవుతూనే ప్రమాదానికి గురైన థాయి ఎయిర్‌వేస్ విమాన ప్రయాణికుల్లో రువాంగ్సాక్ కూడా '11ఏ' సీటులో కూర్చోవడం వల్లే ప్రాణాలతో బయటపడ్డారు.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు
# మావోయిస్టులు మృతి

**భోపాల్, జూన్ 14:** మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా.. ఓ పురుషుడు ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘావర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో అటవీ ప్రాంతంలో సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య పలుమార్లు జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి ప్రవేశించారంటూ నిఘావర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మార్చి, 2026 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే వారి నిర్మూలనకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని, ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోలు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## వేములవాడ పట్టణంలో 5,6,9,10 వార్డుల్లో పలు, సీసీ రోడ్లు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు న్యూస్ 14:** . వేములవాడ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం..గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం హయంలో పడవు పడ్డా పనులను పూర్తి చేస్తున్నాం.ఇప్పటికే పట్టణంలో పలు సామాజిక భవనల కు నిధులు ఇవ్వడం జరిగింది..నాంపల్లిలో మహిళా సంగ భవనానికి,కమ్యూనిటీ భవన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తున్నాను..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతున్నాం..ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు..గత ప్రభుత్వం పది సంవత్సరాలలో మంజూరు చేయని నూతన రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగింది..పేద ధనిక తేడా లేకుండా రేషన్ కార్డు ఉన్నా వారికి సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నాంభూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుంది..వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు కోసం 47 కొట్లు మంజూరు చేయడం జరిగింది..శుక్రవారం రోజున 40 మందికి నష్ట పరిహారం అందించడం జరిగింది..త్వరలోనే రోడ్డు వెడల్పు,ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి..రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీర్వాదాలు అందజేయాలి..ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు రాని వారు ఎలాంటి ఆందోళనలు చెందవద్దు..మరో విడుతలో తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తాం .రాజకీయాలకు అతీతంగా వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధికి కృషి..త్వరలోనే రెండవ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.. వేములవాడ పట్టణంలో ప్రతి వార్డు లో సీసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం చేపడతాం..

# జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం

**తెలుగు వెలుగు న్యూస్ 14.** ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం చైర్మన్, డీఎల్ఎస్ఏ రాజన్న సిరిసిల్ల శ్రీమతి. %ు%. నీరజ మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమని కోర్టులలో పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోగలరని సూచించారు.జీవితం చాలా చిన్నదని మీరందరూ ఎలాంటి గొడవలకు తావివ్వకుండా జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ విజయానికి సహకరించడంలో పోలీసులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మీడియా పనితీరును ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి బి.పుష్పలత, అదనపు ఎస్.పి.శ్రీ.డి.చంద్రయ్య,డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక జైస్వాల్,సీనియర్ సివిల్ జడ్జి శ్రీ.పి.లక్ష్మణాచారి, మేజిస్ట్రేట్లు శ్రీ.ఎ .ప్రవీణ ్,శ్రీమతి కె.సృజన, మిస్.జి.మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ.జె.శ్రీనివాస్ రావు, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.సిహెచ్.భాస్కర్, శ్రీ.ఎ .వేణు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.వి .శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్,ఇతర న్యాయవాదులు,




పోలీసులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు

**40 పోస్టులకు 200 మందిని ఇంటర్వ్యూ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - త్వరలో నియామక పత్రాల అందజేత**



**తెలుగు వెలుగు న్యూస్ 14. సిరిసిల్ల..**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజన్న ఆలయానికి సంబంధించిన వేములవాడ సమీపంలోని తిప్పాపూర్ గోశాలలో సిబ్బంది నియమాకానికి ఇటీవల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించారు.ఈ పోస్టులకు దాదాపు 250 మంది దరఖాస్తు చేసుకోగా,శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంటర్వ్యూలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ అధికారులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్హత,పని అనుభవం తదితర వివరాలను అభ్యర్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు.40 మందిని ఎంపిక చేసి త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.నూతన సిబ్బంది నియామకంతో గోశాలలో కోడెల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలు పరిష్కారం కానున్నాయని వివరించారు.

# ఉట్టి మాటలు కట్టిపెట్టు గట్టిమేలు తలపెట్టు

**నల్లమల బిడ్డా.. పాలమూరు పరిస్థితి ఏంటి - ప్రాజెక్టు విషయంలో ఎందుకింత జాప్యం**

**భారత్ పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పింది- ఇకనైనా దుష్ప్రచారాలు మానండి**

**ఫోన్ టాపింగ్ వ్యవహారం ఇంకా ఎంతకాలం సాగదీస్తారు- మోడీ చేసిన పనులకు ప్రచారం లేదు**

**కాంగ్రెస్ అంటేనే కుంభకోణం - బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజం**



షాద్ నగర్ లో మోడీ 11 సంవత్సరాల పాలన పై మీడియా సమావేశంమాట్లాడితే తాను నల్లమల బిడ్డను అంటూ ప్రచారం చేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో 11 సంవత్సరాల మోడీ పాలనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ఇక్కడ ఎంపీగా గెలిచి తాను పాలమూరు బిడ్డనని ప్రచారం చేసుకొని ప్రాజెక్టును ఒక్క అడుగు కూడా ముందుకు తీసుకోకుండా వెళ్లిపోయారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా ఆయననే అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఇద్దరు కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామన్నారని, అప్పుడు కెసిఆర్ కు గాని, ఇప్పుడు రేవంత్ రెడ్డికి గాని కుర్చీలు దొరకడం లేదని ఎద్దేవా చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేస్తుందని తాను ఆనాడే చెప్పినా ఎవరు పట్టించుకోలేదని, ఇప్పుడు కూడా కేవలం కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో ఒక వంతు పాలన అయిపోయిందని ఇంకా ఎంతకాలం దీనిని సాగదీస్తారని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ ఏం చేసింది అని ప్రశ్నించే కాంగ్రెస్ మధ్యతరగతి వర్గాలకు 12 లక్షల పన్ను పరిమితిని విధించిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా దళిత వర్గాల కోసం గత బడ్జెట్లో 1.5 లక్షల కోట్లు కేటాయించి ందన్నారు. కులాల గణన చేయాలంటూ పట్టుబడుతున్న రాహుల్ గాంధీ ఒక్కసారి బిజెపి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేలను, ఎంపీలను చూడాలన్నారు. ఇందులో 80 శాతం ఎస్సీ ఎస్టీ వర్గాలు, మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల పార్టీ అని, బిజెపి పారదర్శకంగా పనిచేస్తుందని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో ప్రధానమంత్రి మోడీ ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల కోసం తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువత, నిరుద్యోగులు, కార్మికులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలకు తమ ప్రభుత్వ హయాంలో ప్రయోజనాలు చేకూరాలని స్పష్టం చేశారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అవతరించిందని అన్నారు.

**పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాం..**

యుద్ధాల ద్వారా ప్రపంచ వినాశనాన్ని కోరుకునే కుటిల బుద్ధి భారత్ కు లేదని, ఇప్పటి దాకా మన దేశం తన సొంత అవసరాల కోసం ఏ దేశాన్ని కూడా టార్గెట్ చేయలేదని రఘునందన్ రావు అన్నారు. ఉగ్రవాదుల మూక మతాన్ని అడిగి మరి తెహల్గామ్ లో మారణకాండకు తెగిస్తే వారికి బుద్ధి చెప్పేందుకు పాకిస్తాన్ మీద దాడి చేసి వారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. అంతేతప్ప పాకిస్తాన్ లో జీవించే సామాన్య ప్రజలను ప్రభుత్వం లక్షం చేసుకోలేదన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారాలకు తెగబడుతుందని పేర్కొన్నారు. టెర్రరిస్టులకు అతీతమైన దేశం మన భారతదేశం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసే అనవసరమైన దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అంజన్ కుమార్ గౌడ్, డాక్టర్ ప్రేమ్ రాజ్, బొక్క నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, బోసుపల్లి ప్రతాప్, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ టంగుటూరు విజయ్ కుమార్, కమ్మరి భూపాల చారి, కందూరి మనోహర్ రెడ్డి, ప్యాట అశోక్, ఎన్మనోళ్ల వెంకటేష్, పసుపుల ప్రశాంత్, కురుమయ్య, చెట్ల వెంకటేష్ వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## సత్య దేవుని వ్రతమాచరించిన ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు - వెలుగు,తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి)**

సుప్రసిద్ధ అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులు, దివంగత మాజీ ఎమ్మెల్యే మూలా రెడ్డి సతీమణి సత్యవతి శనివారం వ్రతం ఆచరించారు.ఇతిహాసాల ప్రకారం అడిగిన వరాలను తీర్చే దేవుడు కనుక "అన్నవరం దేవుడు" అని అంటారు.భారతదేశంలో ఇది ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

## భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

**10 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**



**తెలుగు వెలుగు న్యూస్ 14.**వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్ర మంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల పంచాయతీరాజ్, ఐటిడిఎ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు, ఇంకా భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అయిదు మండలాల్లోని ప్రధాన సమస్యలపై తక్షణ పరిష్కారం దిశగా చేయవల్సిన కార్యక్రమాలపై అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

## సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి... ఎంపీ ఈటల రాజేందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలనీ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్యనపల్లి సూర్యారావు 67వ పుట్టినరోజు వేడుకలు కూకట్ పల్లి బిజెపి కార్యాలయం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేసి సూర్యారావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం కూకట్ పల్లి రామాలయంలో శ్రీ రాముల వారి దర్శనం చేసుకుని ఆశీస్సులు తీసుకున్నానంతరం బిజెపి ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొని కూకట్ పల్లి డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ - 1 అధ్యక్షురాలు వీరవేణి తన మిత్రులతో కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ,మహిళా మోర్చా నాయకులు, పత్రిక విలేకరులు సూర్యారావునీ కలిసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యారావు జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తోటలో పండినటువంటి సహజ సిద్ధమైన స్వచ్ఛమైన రెండు టన్నుల మామిడి పండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ సూర్యారావు చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, జిల్లా కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, కూకట్ పల్లీ అసెంబ్లీ బిజెపి నాయకులు, కార్యకర్తలు, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# 49 మంది సభ్యులతో సిపిఐ మండల కౌన్సిల్ ఎన్నిక

**నియోజకవర్గ సిపిఐ కార్యాలయాన్ని ప్రారంభించిన షాబీర్ పాషా - ఘనంగా సిపిఐ మండల 16వ మహాసభ**

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



మూడేళ్ళకోసారి జరిగే సిపిఐ అశ్వారావుపేట మండల మహాసభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ 16వ మండల మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల సిపిఐ నాయకులు కార్యకర్తలు శాఖా కార్యదర్శులు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనగా 49 మంది సభ్యులతో మండల కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో మండల ఇంచార్జిగా సీనియర్ నాయకులు ప్రస్తుత మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోగా మండల కార్యదర్శిగా వగ్గెల అర్జునరావు, సహాయ కార్యదర్శిలుగా చిన్నయ్య, కోర్స తిరుపతిరావు, ముక్కంటిలను ఎన్నుకున్నారు. కాగా ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్ భాష పార్టీ జెండాను ఆవిష్కరించగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రజబలి పేరుతో నిర్మించిన సిపిఐ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభి ంచారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ భాష మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు చురుకుగా పనిచేస్తూ పార్టీని ముందుకు నడిపించడానికి కృషి చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని బూర్జవ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత సిపిఐ పార్టీకు ఉందని అన్నారు. అనంతరం సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు మండలంలో పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ సిపిఐ పార్టీని మరింత ముందుకు నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి పంచాయతీలో మన అభ్యర్థుల ఎంపికలో, వారి గెలుపులో మండల కమిటీ సభ్యుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ నూకవరపు విజయకాంత్, జోగిరాజు, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, పఠాన్ జలాల్, అనిల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొందూటి నరేందర్ ఆధ్వర్యంలో జేష్ట మాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

### ఈ చతుర్థి రోజు అన్నదాత బండారి రమేష్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: జేష్ట మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు. బండారి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ మాధురినందకిషోర్, 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్, ఎడ్మ రఘుమారెడ్డి, నవీన్ కుమార్, తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు కత్తి శేకరప్ప, ఎం వెంకట్ రెడ్డి ఆర్ఐ, అభిలాష్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, అమరలింగేశ్వర ప్రవీణ్, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు, ఆగిరు కృష్ణయ్య దంపతులు, సాయి ఈశ్వర్ రెడ్డి దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, పోకల శేఖర్ పరమేశ్వరి దంపతులు, మల్చలం బిక్షపతి దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, పోతే రాజేశ్వర్, అంతటి శ్రీనివాస్ గౌడ్, నక్కల చిన్న, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు..

# రాయికల్ పెద్ద చెరువులో అక్రమంగా చేపల వేట

**- ఇదేమని ప్రశ్నిస్తే దాడికి యత్నం - గతంలో కూడా ఇదే తీరుతో చేపలు పట్టిన వైనం**

**- మత్స్యకారుడికి తీరని అన్యాయం - షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ పెద్ద చెరువులో కొందరు తండావాసులు అక్రమంగా చేపలు పట్టారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని గతంలో కూడా అనేక పర్యాయాలు దొంగతనంగా చేపలు చెరువులో పడుతూ మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తున్నారని చెరువు గుత్తేదారు శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్ద చెరువులో కొంతమందితో కలిసి శంకర్ నాయక్ అనే వ్యక్తి ప్రోద్బలంతో చేపలు పట్టారని బాధితుడు శ్రీనివాస్ తెలిపారు. గతంలో కూడా కొందరు ఇదే చెరువులో అక్రమంగా చేపలు పట్టారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కోసం ఇప్పటివరకు ఇదే చెరువును వేలంపాటలో కొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇదేవిధంగా కొంతమంది తనను వేధించారని, ఇప్పుడు కూడా మళ్లీ అక్రమంగా చేపలు పడుతూ వేధిస్తున్నారని తెలిపారు. 4 లక్షల రూపాయలకు వేలంపాటలో చెరువును కొన్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం జూన్ 26 నాటి వరకు తనకు చెరువు పై పూర్తి హక్కులు ఉన్నాయని, అందులో చేపలను పెంచి పోషిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు శంకర్ నాయక్ ప్రోద్బలంతో కొంతమంది అక్కడ అక్రమంగా చేపలు పడుతున్నారని దీనికి సంబంధించిన తమ వాళ్ళు ఫోటోలు వీడియోలు తీసుకుంటుంటే దాడి చేసేందుకు సిద్ధమయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా చేపలు పడుతూ తమకు ఆర్థికంగా నష్టం కల్పించడమే కాకుండా మానసికంగా హింసించి దాడికి



ప్రయత్నించిన శంకర్ నాయక్ తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు శ్రీనివాస్ మీడియాకు తెలిపారు..

## ఆపరేషన్ సింధూర్ లో సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా మొక్కల పంపిణీ

### ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా 10 వేల పండ్ల మొక్కల కార్యక్రమానికి కూకట్పల్లి జనసేన నేత ఇంచార్జ్ ప్రేమ కుమార్ హాజరయ్యారు.కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్స్ లో వాసుదేవుడు ఆహ్వానం మేరకు ముమ్మారెడ్డి ప్రేమకుమార్,జస్టిస్ భవానీ ప్రసాద్, మిరియాల రాఘవ రావు, వాకాడ తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, అంధే శ్రీరామ్ మూర్తి,యర్రా ఆనందరావు,దాసరి రంగారావు,మోటెపల్లి భరత్,హెచ్న్ మూర్తి, వుచా రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఉచితముగా 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు రక్తదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినీ ఇచ్చే కార్యక్రమాలని, ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలని వాసుదేవుడు మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ వారికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీరమహిళలు మెగా అభిమానులు తధితరులు పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్ కు రైతు భరోసాను వెంటనే

# రైతుల ఖాతాల్లో జమజేయాలి

**పంటల బీమా అమలు చేయాలి**

**సిరిసిల్లలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులలో రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ డిమాండ్**





**తెలుగు న్యూస్ 14.** సిరిసిల్ల ఎన్నికల హామీ కనుగుణంగా తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.ఈ పథకం 2024 వానాకాలం సీజన్ కు వర్తింప చేయలేదు. ఎకరాకు రూ.7,500లు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6000లకు తగ్గించింది. 2025 యాసింగిలో 53.4 లక్షల మందికి రూ.4,366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు.2025-26 సంవత్సరానికి వానాకాలం ప్రారంభమౌతున్నది. ఈ వానాకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలి.అప్పుడే రైతులు తమ పంటలకు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తారు. 18-59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రైతులకు మాత్రమే రూ.5 లక్షల బీమా వర్తింప చేస్తున్నారు. 2024-25లో 42.16లక్షల మందికి రూ.1,433.33 కోట్లు ప్రీమియం చెల్లించగా 12,355 మందికి రూ.616.75 కోట్లు మాత్రమే పరిహారం చెల్లించారు.ప్రీమియం వల్ల కంపెనీలకు వందల కోట్ల లాభాలు వస్తున్నాయి. ప్రభుత్వమే ఒక శాఖను ఏర్పరచడం ద్వారా ప్రస్తుతం చెల్లించే ప్రీమియంలో సగం ప్రీమియంతో బీమా పరిహారం చెల్లించవచ్చు. 2021-22 నుండి 2024 వరకు యేటా 25వేల మంది రైతు కుటుంబాలు పరిహారం పొందుతున్నారు. వాస్తవానికి వయస్సును 18-65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. ఆ విధంగా బీమా సౌకర్యం కల్పించాలి.నాణ్యత లేని విత్తనాలను కొన్ని వ్యవస్థీకృత సంస్థలు అమ్మడం ద్వారా యేటా 5,6లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తింటున్నాయి.విత్తనోత్పత్తి రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు విత్తన చట్టం లేకపోవడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్ట పోతున్నారు. అన్ని పంటల విత్తనాలు కలిసి రాష్ట్రానికి 20 లక్షల క్వింటాల్లు కావాలి. కానీ,రాష్ట్రంలో 1.9 లక్షల క్వింటాళ్లు అదనంగా ఉత్పత్తి చేసి అమెరికా,రష్యా, చైనా దేశాలకు ఎగుమతులు చేస్తున్నాం.రాష్ట్రంలో 444 విత్తన కంపెనీలు, 467 సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. దీనిని వ్యవసాయ శాఖ నియంత్రించలేక పోతున్నది.యేటా వేల క్వింటాళ్ల నాణ్యత లేని విత్తనాల వ్యాపారం సాగుతున్నది. 2014 - 22 మధ్య 991 కల్తి విత్తన కేసులల్లో 1932 మందిపై కేసులు పెట్టారు. ప్రతి యేటా కల్తి వ్యాపారాల వల్ల రైతులను నష్టపరిచిన వ్యవసాయ శాఖ నిర్లిప్తంగా ఉంటున్నది.రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం ఆర్థిక మంత్రి నియంతృత్వంలో వార్షిక రుణ ప్రణాళికను రూపొందిస్తారు.రుణ ప్రణాళికను ప్రకటించడం గానీ, అమలు జరపడం గానీ,వ్యవసాయ శాఖ నిర్వహించడం లేదు. ప్రభుత్వ బడ్జెట్ అంచనాల ప్రకారం 2024-25లో 35.25 లక్షల మంది రైతులకు 90.792 కోట్లు పంట రుణాలు లక్ష్యంగా నిర్ణయించి రూ.60,713 కోట్లు (66.87శాతం) మాత్రమే పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇందులో కూడా బుక్ అడ్జెస్ట్‌మెంట్ ద్వారా రుణాలు తిరగరాసేవే ఎక్కువ.2014 నుండి రుణ మాఫీ పథకాలు రావడంతో బ్యాంకులు వ్యవసాయ రుణాలను తగ్గించి వేశాయి.అందువల్ల రాష్ట్రంలో నేటికీ ఆత్మహత్యలు కొనసాగుతూనే వున్నాయి.మొత్తం 72 లక్షల మంది రైతు కమతాలు ఉండగా బ్యాంకులు 45 లక్షల మందికి మాత్రమే రుణ సౌకర్యం కల్పిస్తున్నాయి.ఈ విధానం సరిచేసి అందరికీ పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వారికున్న భూమి మేరకు ఇవ్వాలి.రుణ ప్రణాళికను వ్యవసాయ ప్రణాళికలో పొందుపరిచి జిల్లాల వారిగా కేటాయింపులను అమలు చేయాలి.2020 -21 నుండి రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం నుండి బయటకు వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన లో చేరుతున్నామని ముఖ్యమంత్రి ప్రకటించి నప్పటికీ 2024-25లో ప్రీమియం చెల్లించకపోవడం వల్ల రైతు బీమా పరిహారం తెలంగాణకు రాలేదు. కనీసం 2025-26లో నైనా మొత్తం రైతుల పంటల ఆధారంగా 2025 జూన్ 15 నాటికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించాలి.అలా ప్రీమియం చెల్లిస్తేనే పంటల బీమా పథకం అమలు జరుగుతుంది. బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా రైతులందరికీ పంటల భీమా సౌకర్యం కల్పించాలి.కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 4 పంటలకు కేంద్ర ప్రభుత్వం కన్న అదనపు కనీస మద్ధతు ధరలు ప్రకటించారు.సన్న దాన్యానికి క్వింటాళ్‌కు రూ.500ల బోనస్ మినహా మిగిలిన పంటలకు నిర్ణయించిన బోనస్ ఇవ్వడం లేదు. మొక్కజొన్న, కందులు,సోయ,పత్తి, జొన్నలు,మిరప, పసుపు,ఎర్రజొన్న, చెరుకు పంటలకు నిర్ణయించిన ధరలు నాఫెడ్ ద్వారా లేదా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు అమలు చేయాలి.కానీ, ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు,మధ్య దళారీలకు లొంగి మార్కెట్‌లలో రైతులు అతితక్కువ ధరలకు అమ్ముకునే విధంగా విధానం రూపొందించారు. కానీ,మంత్రులు మాత్రం కనీసం మద్ధతు ధరలు లభ్యమౌతున్నట్లు ప్రకటిస్తున్నారు. మార్కెటింగ్ శాఖపై ప్రభుత్వానికి నియంత్రణ లేదు. మార్కెట్‌లకు వచ్చిన దాన్యం 15%-%20 రోజుల వరకు కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు యేటా కనీసం మద్ధతు ధరలు రాక రూ.4,500 కోట్లు నష్టపోతున్నారు.అంతేకాక ప్రకృతి వైపరీత్యాల వల్ల యేట రూ.5వేల కోట్ల పంటల నష్టం వాటిల్లినా ఎలాంటి పరిహారం లభించడంలేదు. వ్యవసాయం ప్రకృతి వైపరీత్యాలకు అప్పగించారు. వ్యవసాయ శాఖ ఎలాంటి రికార్డులు నమోదు చేయకపోవడం వల్ల నష్టపోయిన పేద రైతులు ప్రాప్త కాలజ్ఞతగా వ్యవసాయాలు సాగిస్తున్నారు. అందువల్ల రైతులకు జరుగుతున్న నష్టాలే కాక వినియోగదారులకు కావాల్సిన ఉత్పత్తులను ఉత్పత్తి చేసి అందించటానికి వ్యవసాయ ప్రణాళికలు రూపొందించాలి. దిగుమతుల అవసరం లేకుండా ఉత్పత్తులు పెంచాలి.నాణ్యమైన విత్తనాలతో పాటు మౌలిక వసతులను కల్పించాలి.మండల స్థాయిలో వ్యవసాయ శాఖాధికారులు రైతుల సమావేశాలు ఏర్పాటు చేసి భూముల పరిస్థితులను బట్టి పంటలను రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని అమోదించాలి. అలాగే, వ్యవసాయోత్పత్తుల నిలవకు తగిన గోదాములను నిర్మించాలి. మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలి. అప్పుడే రాష్ట్రంలో వ్యవసాయ రంగంతోపాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. అంతేకానీ ప్రకటనల ద్వారా వ్యవసాయ రంగం అబివృద్ధి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్.సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి కోడం రమణ మల్లారపు అరుణ్ కుమార్ జవ్వాజి విమల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు అన్నల్దాస్ గణేష్. మల్లార ప్రశాంత్ గురజాల శ్రీధర్ సూరం పద్మ రమేష్ చంద్ర సిపిఎం నాయకులు . రామంచా అశోక్.గీస బిక్షపతి నక్క దేవదాస్.మల్యాల నరసయ్య. సామలపల్లి రాములు. మనోజ్ సిరిమల సత్యం ఎలిగేటి శ్రీనివాస్. ఉడుత రవిబెజిగం సురేష్.బండి శీను తదితరులు పాల్గొన్నారు..

# విస్తరణ ఓకే .. నష్టపరిహారం ఇప్పించండి

## ఎమ్మెల్యే శంకర్ ను కలుసుకున్న మెయిన్ రోడ్ వ్యాపారస్తులు



నష్టపరిహారం గురించి ప్రభుత్వంతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మెయిన్ రోడ్డు విస్తరణ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ శ్రీకారం చుట్టడంతో వ్యాపారస్తులు అందరూ కలిసి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో తమ దుకాణ సముదాయాలు తొలగించడం వల్ల ఎంతో ఆర్థిక నష్టం జరుగుతుందని కొంతమంది ఒకే షట్టర్ ఉన్నవాళ్లు కూడా ఉన్నారని అలాంటివారు పూర్తిగా నష్టపోతారని ప్రభుత్వం నుండి తమకు నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే శంకర్ ను శనివారం పలువురు వ్యాపారస్తులు స్థానిక క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. వ్యాపారస్తులు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మెయిన్ రోడ్డు విస్తరణ ఎంతో ముఖ్యమని పెరుగుతున్న జనాభా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని ఇది భవిష్యత్తు తరాలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికే మెయిన్ రోడ్డు విస్తరణ లేక ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం ఇతర అసౌకర్యాలు కలుగుతున్నాయని ఈ క్రమంలో అందరూ స్వచ్ఛందంగా సహకరించి విస్తరణకు కృషి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పలపట్ల మోహన్ రావు, గజవాడ నరసింహులు, కోట్ర రఘు, రవి, గోపాల్ చారి నాగిళ్ల ప్రభాకర్ నాగిళ్ల ప్రకాష్ గందె సురేష్ కమ్మదనం సుధాకర్ ప్రవీణ్ పల్నాటి శ్రీనివాస్ నర్సింలు షంషీర్, ఎంసాని శ్రీనివాస్, జి శ్రీనివాస్ తదితర వ్యాపారస్తులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలి

**- గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసినవారు తిరిగి స్వంత గూటికి రావాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కో ఆప్షన్ సభ్యులు.**

తెలుగు వెలుగు న్యూస్ 14.రానున్న వేములవాడ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ పట్టణంలోని తాటి కొండ రాజయ్య ఫంక్షన్ హాల్ లో వేములవాడ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ 200 మందితో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలోకి రావడం మళ్ళీ తిరిగి స్వంత ఇంటికి వస్తున్నట్లుగా ఉందని ,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు తనను ఆకట్టుకున్నాయని, ప్రజల కోసం మరింతగా పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నానని, అనాడు కాంగ్రెస్ గెలిచిన 3 ఎంపీటీసీ లో తను ఒకడినని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతో తనకు విడదీయరాని అనుబంధం పెనవేసుకుందిని కట్కూరి శ్రీనివాస్ పేర్కొన్నారుప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్ననని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి పేద ప్రజలకు అనేక పథకాలను రూపకల్పన చేసిందని తెలిపారు.కొత్త పాత అనే తేడా లేకుండా కలసిగట్టుగా పని చేస్తు ముందుకు పోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాల న్నారు.గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడ అమలు చేయలేదన్నారు.అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం అన్నాం ం.గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసి వేర పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని వారందరు తిరిగి స్వంత గూటికి రావాలని పిలుపునిచ్చారు.చేరిన వారిలో కాముటాల వేణు,కముటల రాజు, తాటికింద అనిల్, ఎర్రబెల్లి రాజశేఖర్, వంగర కిరణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజ్యం, కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్



కచ్చకాయల ఎల్లయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దైత కుమార్,కృష్ణ, నాగరాజు,తోట రాజు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి,నాయకులు,కూరగాయల కొమురయ్య,బింగి మహేష్,పుల్కమ్ రాజు,గూడూరి మధు,పాత సత్యలక్ష్మి,ఫిర్ మహ్మద్,భాశెట్టి రవీందర్,పులి రాంబాబు,ఇప్పపుల అజయ్,ముకుంద రెడ్డి,ఎర్ర శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కార్యకర్తలు తదితరాలు ఉన్నారు.

# సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆస్తులమ్మి రాజకీయాలు చేశాం

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆస్తులమ్మి రాజకీయాలు చేస్తున్నామని పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ హక్కున చేర్చుకుంటుందన్నారు. పదవులు రాలేదని ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. కూకట్పల్లి నియోజ కవర్గానికి సంబంధించి బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల నియామకాల కోసం దరఖాస్తులను శనివారం మూసాపేట్ లోని పార్టీ కార్యాల యంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో సేకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దుర్గం భాస్కరరావు కూకట్పల్లి నియోజకవర్గ పరిశీలకురాలు పారిజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరుగు తాయని నాయకులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అధిష్టానం దరఖాస్తుల పరిశీలన అనంతరం డివిజన్ బ్లాక్ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందన్నారు.

# అద్వానీ సూర్యరావును అభినందించిన ఈటెల రాజేందర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యరావును ఆయన నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కలిసి కాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవ కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు పుస్తకాలు పళ్ళను పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలతో పాటు బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం సూర్యారావు బిజెపి కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలను మామిడిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, నాయినేని సూర్యప్రకాశ్రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఎంజాల పద్మయ్య, ఆకుల వెంకటస్వామి, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, దుర్గారావు,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అద్వాని సూర్యారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** బిజెపి కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు పుట్టినరోజు సందర్భంగా లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి లోని బిజెపి కార్యాలయం లో హర్షణపల్లి సూర్యారావునీ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయ కులు ఆకుల వెంకటస్వామి, యంజాల పద్మయ్య, నాగరాజు, కృష్ణప్రియ, శంకర్ రెడ్డి, సంతోష్, రమణా రెడ్డి, మంజు, ఇమ్రాన్, మంజునాథ, సాయన్న తదితరులు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## పలు బాధిత కుటుంబాలను పరమర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



తెలుగు వెలుగు (ఎరుగట్ల మండలం) నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్ల మండలంనాగేంద్ర నగర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరమర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్.1. గ్రామానికి చెందిన గాండ్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారి కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది 2. మేర లింబాద్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఈరోజు ఆయనను పరామర్శించారు.3. అలాగే గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన సోమ గంగారెడ్డి ఇటీవల గుండె పోటుతో మరణించారు. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం నూతన కమిటీ నియామకం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని దేవినగర్ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా మాధవరం రామచందర్రావు, సలహాదారులుగా ఎస్ రామచంద్రరావు, ఎన్ శ్రీనివాసరావు (తులసిరావు), ఎం నర్సింగరావు, ఎం అశోక్, కమిటీ సభ్యులుగా జే. అమరేందర్రావు, డి.వెంగళరావు, బద్రి ప్రసాద్ శర్మ, డి. నర్మదా రెడ్డి, ఎం లక్ష్మీ యాదవ్, కుమ్మరి బిక్షపతి, జి నర్సింగ్ గౌడ్, శేఖర్, వివేక్వర్ధన్, ఎం. వెంకట్రావు, జి. వెంకటేశ్వరరావు, జై యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు శనివారం కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావును కలిశారు. అనంతరం ఆయన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్యాద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు జన్మదిన వేడుకలు


**శుభాకాంక్షలు తెలియజేసిన పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, పలువురు సీనియర్ నేతలు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా కూకట్పల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకల సందర్భంగా కూకట్పల్లికి చెందిన పలువురు సీనియర్ నాయకులు శాలువా కప్పి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అద్వానీ సూర్యారావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పుస్తకాలు, మామిడి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అద్వానీ సూర్యరావును శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయినేని సూర్యప్రకాశ్రావు, మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆకుల వెంకటస్వామి, ఏంజాల పద్మయ్య, పాపారావు, భూపాల్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, శంకర్ రెడ్డి, తదితరులు సూర్యరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీడిత ప్రజల పోరాట చిహ్నం చేగువేరా...



**రామన్నపేట, జూన్ 14**

గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజల కోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా అని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్ అన్నారు. శనివారం చేగువేర జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ చేగువేరా మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి,ఆ పేరు ఒక నినాదం. అయన జీవితం ఒక పాఠం అని కొనియాడారు. అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, 1928లో జన్మించిన ఆయన యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిద్య్రం అసమానతలను చూసి చలించిపోయాడని ఆ అనుభవాలే ఆయనలో విప్లవ భావాలను రగిలించాయని తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో పెడల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొని 1959లో క్యూబాలో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థాపనకు దారి తీసేలా చేగువేరా కృషి చేశారని చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాల్లో విప్లవాలను ప్రేరేపించి ప్రపంచవ్యాప్తంగా ఒక విప్లవ చిహ్నంగా మారాడని అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూ అనేక దేశాలలో యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, వేముల సైదులు,గొరిగె సోములు,మునుకుంట్ల లెనిన్, రషీద్,పులి బిక్షం, శానగొండ వెంకటేశ్వర్లు, లింగస్వామి,పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా బడిబాట

**ఖానాపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బడి బాట పై నిర్లక్ష్యం**

**ప్రవేశాలు చాల తక్కువే**

**మూతపడిన పాఠశాలలో పరిధిలో బడిబాట సున్న**

**ఓ పాఠశాలలో 29 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు**



**ఖానాపురం , జూన్ 14:**

మండలంలోని మెజార్టీ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. ఒకటి , రెండు పాఠశాలల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం పై అవగాహన కల్పించి శ్రమిస్తున్నప్పటికీ ఓవరాల్ గా మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తుంది.ఇదే విషయమై మా జనం స్ఫూర్తి పత్రిక ద్వారా సర్వే చేయగా గ్రామాల్లో ఉపాధ్యాయుల నిబద్ధత పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దీనితో తక్కువగా నూతన ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది . ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థి రేషియోలో చాలా తేడా ఉండగా, నిర్లక్ష్య పూరిత విధానము, పర్యవేక్షణ లోపం తో ఈ సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్నది. దీనితో మండలంలో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 25 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, 60 వరకు ఇద్దరు ఉండాలి. కానీ మండలంలో ముచ్చటగా మూడు , నాలుగు ప్రాథమిక పాఠశాలలో 50 మంది కంటే ఎక్కువగా విద్యార్థులు ఉన్నారు. చాలా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 30 దాటకపోవడం గమనార్హం. దాదాపు 35-40 మంది ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ వినిపిస్తోంది. ఉదాహరణకు ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ ఎస్ నాజీ తండా పాఠశాలలో 29 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు కానీ ప్రభుత్వ జి ఓ ప్రకారం ఇద్దరే ఉండాలి. ఇద్దరూ ఉపాధ్యాయులు అదనంగా ఉన్నారు.అలాగే ఎంపీపీ ఎస్ ధర్మారావుపేట,ఎంపీపీ ఎస్ దబీర్ పేట పాఠశాలలో ఎంపీపీ ఎస్ కొత్తూరు, ఎంపీపీ ఎస్ రాగంపేట, ఎంపీపీ ఎస్ మంగళారిపేట, ఎంపీపీ ఎస్ మనుబోతుల గడ్డ ఇలా చాలా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారము వీరందరూ ఎప్పుడైనా రేషనలైజేషన్ పేరుతో లేదా డిప్యుటేషన్ పై వేరే పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది.కానీ ఇక్కడ విద్యాధికారి సరైన ప్రణాళిక , ప్రత్యేక దృష్టి పెట్టకుండా ఆర్థిక పరమైన వాటి పైన శ్రద్ధ వహించడం తో మండలంలో విద్యా వ్యవస్థ గాడి తప్పింది.ప్రవేశాల సంఖ్య తగ్గిపోవ దానికి ముఖ్యకారణము నిర్లక్ష్యం మాత్రమే. మూతపడిన పాఠశాలలో బడిబాట నిర్వహించక పోవడం ఉపాధ్యాయులు ఉండి గత సంవత్సరం జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలలైన ఎంపీపీ ఎస్ చిలకమ్మ తండా, పెద్దమ్మ గడ్డ,వేప చెట్టు తండా ఈ మూడు పాఠశాలలో ఇప్పటి వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించ కపోవడం తో ఎంఈఓ కు బడులు తెరిపించా లానే ఉద్దేశ్యం లేదని స్పష్టం అవుతుంది.లేక ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పాఠశాలలో బడిబాట నిర్వహించాలని సూచించిన నేపథ్యంలో ఉదాసీనత ఎందుకు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీపీ ఎస్ పెద్దమ్మగడ్డ పాఠశాలలో బడి బాట నిర్వహించడం లేదని ఆ బడి ఉపాధ్యాయుడిని సంప్రదించగా మా పాఠశాల మూత పడ్డది, నేను వేరే పాఠశాలలో ఉన్నాను, నేను బడిబాట చేయను అని దురుసుగా మాట్లాడాడు. దీనిపై ఖానాపురం కాంప్లెక్స్ హెచ్ఎం వివరణ కోరగా.. మేము ఆ పాఠశాలలో బడిబాట నిర్వహించడం లేదు.. ఆ పాఠశాల మూతబడినది.. అతనిని డెప్యూటేషన్ పై వెళ్లాడని బదులిచ్చారు. ప్రతి పాఠశాలలో బడిబాట నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ కాంప్లెక్స్ హెచ్ఎం కి విషయం తెలియదా లేక ఎంఈఓ భర్త అయినందున అలా బదులిచ్చిందా అనేది తెలియదు.

### హై స్కూల్ లలో కూడా అంతంత మాత్రమే..

మండలం లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సంఖ్య ఎక్కువగా ఉంది. జెడ్పీ అశోక్ నగర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 70 ఉపాధ్యాయుల సంఖ్య 16 కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 9 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేయాలి, జడ్.పి.హెచ్.ఎస్ బుధరావుపేటలో కూడా కాస్త అటూ ఇటుగా ఇదే పరిస్థితి. వీరిలో కొందరు బయట మండలాల్లో డిప్యుటేషన్ లో ఉండగా ఇంకొందరిని మిగులు ఉపాధ్యాయులుగా ఎంఈఓ చూపెట్టలేదు. పోనీ ఉపాధ్యాయుల సంఖ్యకు అనుగుణంగా విద్యార్థులను పెంచే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయక పోతే ప్రభుత్వ బడుల్లో జీవం రాదు. ఇలా మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి కారణం ఏమిటి అని అన్వేషించి ప్రత్యామ్నాయంగా తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఒప్పించే ప్రయత్నాలు మాత్రం చేయలేదు. మండలంలో విద్యా వ్యవస్థ లో నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. సరైన ప్రణాళిక లేకపోవడం ఉపాధ్యాయ సంఘాలు కూడా ఉపాధ్యాయులతో సమన్వయము చేయకపోవడం , వ్యక్తి పూజ చేయడం వంటి వాటి వలన అంతా తూతూ మంత్రంగానే జరుగుతుంది. ఇకనైనా బడిబాట నిర్వహించని పాఠశాలల ఉపాధ్యాయులు పై చర్యలు తీసుకొని విధుల పట్ల భాద్యతారహితంగా వ్యవహరించి అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు,మండల ప్రజలు,తల్లిదండ్రులు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో - డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ్ చంద్రు నాయక్**



**నర్సింహులపేట, జూన్. 14**

పేద ప్రజల అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ప్రజా ప్రభుత్వమని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శాసనసభ ఉప సభాపతి జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. శనివారం నరసింహులపేట మండలంలోని పెద్ద నాగారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల తొలి విడత కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలకు ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వం ద్వారా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందరూ సహకరించాలని వారు కోరారు. సంవత్సరం నర కాలంలోనే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళు_న్నానని అయన అన్నారు. రానున్న రోజుల్లో నాలుగు విడుదల లో అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రమేష్ బాబు మండల అభివృద్ధి అధికారి కిన్నెర యాకయ్య, హౌసింగ్ ఏఈ సుగుణాకర్ రావు, రెవెన్యూ అధికారి అఖిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నేత సతీష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు శేరి రామకృష్ణ గాడిదల సోమలింగం మధుబాబు నరేష్ గుండగాని వెంకన్న గౌడ్, అశోక్ రెడ్డి, అనిల్ రాజేందర్, రాజు, భాస్కర్, బోనాల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, పాపా నాయక్, లాలూ నాయక్, వీరు నాయక్, శంకర్ నాయక్, అలవాల శ్రీనివాస్, మహబూబ్ ఖాన్, దోమల యాదగిరి గౌడ్, గాడిపెల్లి శ్రీనివాస్ గౌడ్, చల్ల మధుకర్ రెడ్డి, రమేష్,లచ్చు,ఈరన్న, రాజేందర్ నాయక్, కాస యాకయ్య, కొంపల్లి యాకన్న, ఉపేందర్ గౌడ్, వీరన్న నాయక్, రాజు నాయక్, ముఖేష్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంట కన్నీరు కారిస్తే రాష్ట్ర ప్రభుత్వ పతనం ఖాయం

**సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు**

**తెగిపోయిన చెరువు కట్టలను తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం అధ్వర్యంలో ధర్నా**




**నెల్లికుదురు, జూన్ 14**

అన్నం పండించే అన్నదాత కంట కన్నీరు కారిస్తే ప్రభుత్వ పతనం ఖాయమని సిపిఎం మండల కార్యదర్శి ఇ సంపల్లి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గత సంవత్సరం భారీ వర్షాలకు తెగిపోయిన రాజుల కొత్తపల్లి రావిరాల, చెరువుల మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం భారీ అకాల వర్షాల వలన తెగిపోయిన చెరువు కట్టలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని %శ్రీ%ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చెరువు కట్టలు తెగటం వలన కోట్లాది రూపాయలు రైతాంగానికి నష్టం జరిగిందని ఇట్టి చెరువు కట్టలను తక్షణమే పూర్తి చేసి వర్షాకాల పంటలకు నీరు అందేలా ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు దీనివలన వ్యవసాయ ఆధారిత వర్గాలు పూర్తిగా నష్టపోతాయని ఇప్పటికీ గ్రామాల్లో రైతాంగం బ్రతుకుతెరువు కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళుతున్నారని, వ్యవసాయ కూలీల బతుకు వర్ణ వర్ణనాతీతం అని అన్నారు, రావిరాల గ్రామ చెరువు కట్ట తెగటం వలన దీని కింద పారకం రావిరాల, మదంతుర్తి మునిగల వేడు, జయపురం శివారు వరకు నీటి పారుదల ఉంటుందని తక్షణమే తెగిపోయిన చెరువు కట్టలను మరమ్మతులు చేపట్టాలని లేనియెడల రాజుల కొత్త పెల్లి రావిరాల ఆలేరు గ్రామ రైతాంగాన్ని ఐక్యం చేసి రైతాంగ పోరాటాలను చేస్తామని తక్షణమే ప్రభుత్వం స్పందించి చెరువు కట్టల మరమ్మతూ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోట యాకన్న, తోట నరసయ్య, బాణాల యా కన్న , పెరుమాండ్ల పుల్లయ్య, భూక్య బిక్షపతి, ఐలేష్, రవి, కొట్టం వెంకన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా సారక శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవం

**బయ్యారం, జూన్ 14**



బయ్యారం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా బయ్యారం మండల కేంద్రానికి చెందిన సారక శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సీపీఐ బయ్యారం మండల సభ సంతలాల్ పోడ్ తండాలో సిపిఐ పార్టీ మండల మహాసభలో ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.తనపై నమ్మకంతో మూడోసారి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి. రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కేసముద్రం, జూన్ 14:**

నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నూతన గృహ నిర్మాణ ముగ్గు పోసే కార్యక్రమాన్ని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ మరియు ఎన్టీఆర్ నగర్ లోని నిరుపేద లబ్ధిదారులకు శనివారం ముగ్గులు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే నా ఇందిరమ్మ ఇండ్లు గుర్తుకు వస్తాయని, పేదల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు గోపాల్,సుభాష్ రెడ్డి, చిట్ట సులోచన, కీర్తి శ్రీలత, హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్, మున్సిపల్ ఆఫీసర్లు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసముద్రం విలేజ్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల ఓ బి సి అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, విలేజ్ గ్రామ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల లక్ష్మణ్,గుబరాజు, గుండు లక్ష్మీనారాయణ,జీలకర్ర బాబు, బట్టి గులాబీ, ఎండి సోనీ,ఎస్ కే యాకుబ్బి, తదితరులు పాల్గొన్నారు.

## పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట: జూన్ 14**



రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన సుర్వి. స్వామి(వాటర్ ప్లాంట్) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి శనివారం స్వామి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ ,మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్ , మాజీ వార్డ్ నెంబర్ నాగాటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివకుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ,చల్లా ఆనంద్,చల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం

**యాదాద్రి జిల్లా :వలిగొండ జూన్ 14**



భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ కట్ల యాదగిరి అధ్యక్షతన శనివారం స్థానిక దేవి శ్రీ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా వివరిస్తున్నాయన్నారు. ఆపరేషన్ పవర్ పేరుతో మావోయిస్టులను హతమార్చడం బిజెపి నాయకుల అవినీతి కుంభకోణాలతో కురుకుపోయారని వారు అన్నారు. దేశంలో తీవ్రవాదుల పేరుతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ రైతు కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. భారతదేశ సంపదను ఆదాని అంబానీ చేతులలో పెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల నాయకులు బాలగోని సత్యనారాయణ, బోడిగే సుదర్శన్, నరిగె యాదయ్య, సల్వాద్రి రవీందర్, సుద్దాల సాయికుమార్, పులిపలుపుల మల్లేశం, సలిగంజి కృష్ణ కుమార్, మచ్చ లక్ష్మీనారాయణ, యాస జనార్దన్ రెడ్డి, నార్కట్ పల్లి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**ఎన్ హెచ్ ఆర్ సి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ దామెర భూపాల్**



**జూన్ 14, సంస్థాన్ నారాయణపురం :**

సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గ్రామంలో దామెర భూపాల్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బూర యాదగిరి గారు మరియు యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్ గారు మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## నియోజకవర్గానికి 1000 గృహాలు మంజూరు పట్ల నేతల హర్షం

**నెల్లికుదురు, జూన్ 14**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం పట్ల మండల నేతలు హర్షం తెలిపారు ఈ సందర్భంగా , బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి అదనంగా వేయి గృహాలు మంజూరు చేసిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తోపాటు అందుకు కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గిరిజన నియోజకవర్గమైనందున ఈ ప్రాంతంలోని అభివృద్ధి కోసం అత్యధిక నిధులు మంజూరు చేసేలా ఎంపీ ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలు పేదలకేనా ?

**- ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చదవరు**

**- ఇదే నిజం ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో సమ దృష్టి లోపం .... కార్పొరేట్ పాఠశాలలకు అందలం - తొవ్వ, ప్రత్యేక కథనం**




ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పరిచి నాణ్యమైన విద్యను అందించాలానే దృఢ సంకల్పంతో కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టి నిధులు సమకూరుస్తుంటే ప్రభుత్వ పాఠశాలలో అనుకున్నంత విద్యా ప్రమాణాలు మెరుగుపడటం లేదు. అనుకున్నంత సత్ఫలితాలు సాధించడం లేదు. దీనికి కారణం ఎవరు. ఎందుకు ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయుల పిల్లలు అదేవిధంగా ధనవంతుల పిల్లలు చదవడం లేదు . జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లాలో ఒక సామాన్యుడు ఉపాధ్యాయులను ప్రశ్నించే స్థాయిలో విద్య వ్యవస్థ దిగజారే పరిస్థితికి ఎందుకు వచ్చింది . ముఖ్యంగా ఉపాధ్యాయుల తాము చెప్పే చదువులు పేదలకు దారిద్ర రేఖ కు దిగువన ఉన్నవారికే అనే మూసా ధోరణి ఇంకా ఎందుకు కొనసాగుతుంది. ఇవన్నీ ఆత్మ విమర్శ చేసుకునే స్థాయికి ఉపాధ్యాయ ,విద్యా వ్యవస్థ ఆత్మవలోకనం చేసుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు తమ పిల్లలను మాత్రం ఏస్ఆర్, శ్రీ చైతన్య , ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ,లేకాకుండా మరెన్నో కార్పొరేట్ పాఠశాలలో ఎందుకు చదివిస్తున్నారు. తమ విద్యా చెప్పే ప్రమాణాలు తమ పిల్లలకు సరిపోవనా ! లేదా పేదల పిల్లలు ఏమైపోయిన పరవాలేదా? తమ పిల్లలు మాత్రమే ఉన్నతంగా ఎదగాలని అక్కాక్షిస్తున్నారా ! ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు సమ దృష్టి, సమ భావన లేదనిపిస్తుంది ఇదే నిజం పలు తొవ్వ ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఎంతో మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల అభిప్రాయం సేకరణ చేశారు. "ఇదే నిజం" శీర్షిక అక్షర విప్లవంతో మార్పు తీసుకురావాలని ప్రయత్నంలో భాగంగా, నిజంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే కూలీల పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు, మధ్య తరగతి వారి పిల్లలు, కడు బీద కుటుంబంలో జన్మించిన పిల్లలు అనాద పిల్లలు చదువుతున్న విషయం అందరికి తెలిసిందే. మరి ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పిల్లలు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కార్పోరేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. ఇది ఎంత వరకు సమంజసం. అందుకే ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమ దృష్టి లేదనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంటుంది. జయశంకర్ "బడి బాట" కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతం చేశారనే దృక్పథంతో ఉంది. కానీ ఫలితాలు సుదూరంలో ఉన్నాయి. కారణం, నిజంగా బడి బాట చిత్త శుద్ధితో జరుగలేదనే వాస్తవం కండ్లకు కట్టినట్లు కనిపిస్తుంది . ఎందుకు అంటే ప్రతి ప్రభుత్వ పాఠశాల తమ సమీపంలో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేస్తున్నారు తప్ప ఉన్నత వర్గం వారి ఇంటికి వెళ్లి ఎందుకు ప్రచారం చేయడంలేదు. ఆదిలాబాద్ జిల్లా లో కొన్ని ప్రాంతాల్లో దళిత బడుగు బహుజన కాలనీలకు ఎందుకు జయశంకర్ బడి బాట ప్రచారం చేశారు. పక్కనే వేరే కాలనీల్లో , ఇతర ప్రాంతంలో ధనవంతులు, ధన్వంతరీ లు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వాళ్ళ పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ టీచర్లు ఎందుకు ప్రయత్నాలు చేయలేకపోతున్నారు? ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో సమ దృష్టి లోపం.అంటే ఇది కాదా . ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పిల్లలు కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్నారు. అందుకే ఉన్నత స్థాయిలో ఉన్న వారి అడ్మిషన్లు అడిగే దమ్ము, ధైర్యం లేదు. ఇది నిజం. 20 నుంచి 30 సంవత్సరాలు సర్వీస్ ఉన్న దాదాపు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదివి వచ్చినవారే. మీరు 40 వేల నుంచి లక్షల పైగా జీతలు తీసుకుంటున్నారు. వీరి జీతంలో పేదల పన్నులు వున్నాయి కదా,విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రకాల ప్రయోజనాలు, వసతులు సౌకర్యాలు కల్పిస్తుంది. మీరెంత వరకు చిత్త శుద్ధితో పని చేస్తున్నారని "తొవ్వ" ప్రశ్నిస్తుంది.

**ఇప్పటికేం సమయం మించి పోలేదు.**

విద్యాశాఖ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ మధ్య కాలంలో ఒక వార్త వెలుగులోకి వచ్చింది. ప్రైవేటు స్కూల్ బస్సులను కట్టడి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అది ఏమైనా కావచ్చు. గతంలో పేద, ధనిక వర్గాలు అని తేడా లేకుండా అందరి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్య, విజ్ఞానం వికాసం పొందారు . గొప్ప స్థాయికి ఎదిగారు. చరిత్ర చెపుతోంది. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. ఇది నిజం. ఇదే నిజం...

# ఘనంగా వందరోజుల సెలబ్రేషన్

**- 100 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**




**గండిపేట్ జూన్ 14:**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మణికొండ మున్సిపాలిటీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్, అల్కాపురి టౌన్ షిప్ లో జరిగిన గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండా కార్యక్రమంపై 100 రోజుల నివేదికను విడుదల చేశారు కిక్కిరిసిన కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసిన కార్యక్రమానికి అధ్యక్షుత వహించిన సీతారాం ధూళిపాళ తన సందేశం ద్వారా గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని 2025 మార్చి 3 న మొదలుపెట్టి న నుంచి ప్రజల వద్దకు చేరుకుని వారితో మమేకమై పరిష్కారము లేని దీర్ఘకాలిక పౌర సంబంధిత సమస్యలు తెలుసుకొన్న సారాంశంలో మణికొండ లో గత 5 సంవత్సరములు కాంగ్రెస్ బీజేపీ ఆధ్వర్యంలోని మున్సిపల్ కౌన్సిల్ అనేక ముఖ్యమైన అంశాలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని. ప్రజలతో జరిగిన పరస్పర చర్యల్లో 95 శాతం మంది ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ మా ప్రయత్నాలను అభినందించారు. మణికొండ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైన అంశాల్లో ముఖ్యంగా 2019 లో 45 లక్షల బడ్జెట్‌తో పునాది రాయి వేసిన అంబేద్కర్ భవన్‌పై ఎలాంటి చర్యలేదు, ఇది భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం కాబట్టి బాబాసాహెబ్‌కు అవమా నకరం.పుప్పాలగూడ గ్రామం నుండి శ్మశాన వాటికకు వెళ్లే పాత రోడ్డు ఒక బిల్డర్ ఆక్రమించు కోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎటువంటి చర్యలేదు. మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ, తిరుమల హిల్స్, పంచవటి కాలనీ మొదలైన చోట్ల కాలి స్థలంలు పరిరక్షించడంలో ఎటువంటి చర్య లేదు. తిరుమల హిల్స్‌లో హైడ్రా అధికారులను సంప్రదించిన తర్వాతే రికవర్ చేయగలిగారు. అలాగే హై టెన్షన్ వైర్ లైన్ల కింద వెంకటేశ్వర కాలనీ రోడ్డుకీ చర్య లేదు. ట్రయల్స్ దగ్గర హై టెన్షన్ వైర్ లైన్ల కింద బాక్స్ డ్రైన్ కమ్ రోడ్డు పైనా చర్య లేదు. పుప్పాలగూడలో ధోబీ ఘాట్ అభివృద్ధిపై 2 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. బుల్కాపూర్ నాలా పాండెన్ వాగు నాలకు సంబంధించి దుర్వాసన,దోమల సమస్యను నివారించేందుకు ఎటువంటి చర్యలేదు. గత సంవత్సరం వరకు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో రోడ్డు మరమ్మత్తులపై ఎటువంటి చర్య లేదు రోడ్ వెడల్పు పనుల పైనా చర్యలు లేవు. అక్రమ నిర్మాణాలపై ఎటువంటి నియంత్రణ చర్య లేదు. ప్రాపర్టీ ట్యాక్స్ పెంపు అంశంపై కౌన్సెల్ లో ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదు. మణికొండ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా 40 హైరైజ్ అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో సమగ్ర డ్రెయినేజ్ ప్రణాళికపై ఎటువంటి చర్చ లేదా ? తీర్మానం లేదు. నీటి రిజర్వాయర్లు 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించ బడ్డప్పటికీ, వాటిని వినియోగంలోకి తేవడంలో ఎటువంటి చర్య లేదు. పరిశుభ్రత కార్మికుల జీతాలు, ఉద్యోగుల సంఖ్య, జీవన ప్రమాణాలు పెంచే దిశగా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి చర్య తీసుకోలేదు. వీధి శునకాలకి ఆశ్రయం కల్పించే హోం ఏర్పాటుపై ఎటువంటి చర్య లేదు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు లేవు. విద్యుత్ సరఫరాకు ఉన్న డిమాండ్‌ను ప్రాజెక్ట్ చేయడంలో మున్సిపాలిటీ విఫలమైంది. ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల కోసం పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటులో సరైన చర్యలు లేవు. స్ట్రీట్ వెండర్ల చట్టం 2014 అమలులో ఎటువంటి పురోగతిలేదు. ఫలితంగా వీరికి జీవన ప్రమాణాల్లో ఎటువంటి మెరుగుదల లేదు. రెడీ మిక్స్ కాంక్రీట్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు అమలు లోనూ, వారి ట్రక్కుల రాకపోకల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ లోనూ మున్సిపాలిటీ విఫలమైందనీ తెలియపరచారు. అటు పిమ్మట సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంస్థాగత ఖాళీలను భర్తీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు గుడ్ మార్నింగ్ మణికొండ ప్రోగ్రామ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమము, ఇలాంటి కార్యక్రమాలు నిరంతర కొనసాగిస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని అన్నారు. అదేవిధంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడుతూ రాజేంద్రనగర్ ప్రజల పక్షాన నిలబడదామని కోరారు.

## రాష్ట్రాల్లోనే అభివృద్ధిలో పాలకుర్తి రోల్ మోడల్ గా నిలుస్తుంది

**దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి**



**శంషాబాద్, జూన్ 14:**

రాష్ట్రాల్లోనే అభివృద్ధిలో పాలకుర్తి రోల్ మోడల్ గా నిలుస్తుందని దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు . దేవరుప్పుల మండలంలోని కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌడూరు గ్రామాలలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన 35 లక్షల రూ, సీసీ రోడ్డు డ్రైనేజీ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొలుకొండ గ్రామానికి రూ. 12 లక్షలు, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి రూ. 8 లక్షలు, చౌడూరు గ్రామానికి రూ. 15 లక్షలు, మొత్తం 35 లక్షలునిధులు సమకూర్చమని అన్నారు .. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ప్రతి ఒక్క గ్రామంలో మౌలిక వసతులు, రహదారి వ్యవస్థ, పారిశుద్ధ్య వాతావరణం మెరుగుపడాలని మా సంకల్పం. రోడ్లు డ్రైనేజీలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయి. కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌడూరు గ్రామాల ప్రజలకు తగిన రహదారి, మురుగునీటి పారుదల వసతులు అందించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయి..ప్రతి రూపాయి ప్రజల అవసరాల కోసం ఖర్చవ్వాలి. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తవ్వాలని సంబంధిత అధికారులకు సూచించాం. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కొనసాగుతున్న నా ప్రయాణానికి మీ అందరి సహకారం కావాలి. అని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## చేనేత వృత్తికి చేయూత....

**బట్టలను నేసి భరోసా కల్పించిన ఎమ్మెల్యే**

**నేతకాడు రచ్చ కృష్ణమూర్తి ఇంటికివెళ్ళి న యశస్వినిరెడ్డి**

**శంషాబాద్, జూన్ 14:**



చేనేత వృత్తికి చేయూత కల్పించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు . శనివారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కొలుకొండ గ్రామంలో చేనేత వృత్తిని జీవనాధారంగా చేపట్టిన చేనేత కార్మికుడు రచ్చ కృష్ణమూర్తి ఇంటిని సందర్శించారు. వారి కుటుంబ జీవనశైలిని సమీక్షిస్తూ, హస్తకళకు సంబంధించిన వివిధ అంశాలను అవగాహన చేసుకున్నారు.. ఈ సందర్భంలో ఎమ్మెల్యే స్వయంగా చేనేత మగ్గం పై కూర్చుని, నేత నేసి అనుభవం పొందారు. చేనేత కార్మికుల కష్టాన్ని దగ్గర నుంచి చూసి, వారి ప్రతిభను అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేనేత మన సంస్కృతి, సమాజ అభివృద్ధికి అద్దం పడుతుందన్నారు . నేడు చాలామంది ఈ కళను కొనసాగిస్తూ కుటుంబాలను నిలబెట్టుకుంటున్నారు. కృషితో పాటు కళతో జీవించే రచ్చ కృష్ణమూర్తి వంటి వారిని నేను వ్యక్తిగతంగా అభినందించాలి అనిపించింది. వారి ఇంటికి వచ్చి, వారి జీవితాన్ని దగ్గరగా చూసి నేనెంతో గర్వంగా భావిస్తున్నాను నన్నారు ప్రభుత్వంగా చేనేత కార్మికుల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తాం. వారికి మద్దతుగా నూతన పథకాలు, మార్కెట్ అవకాశాలు, శిక్షణా శిబిరాలు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని . మన పాత సంప్రదాయాలకు గౌరవం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి, అని వారు పేర్కొన్నారు..ఈ సందర్భంగా గ్రామస్థులు, చేనేత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పుకు ప్రేరణగా నిలిచే ఈ కార్యక్రమం గ్రామంలో సానుకూల స్పందన తెచ్చిందన్నారు ..

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ని పరామర్శించిన బహుజనవాది వివేక్

**నర్సింహులపేట,జూన్ 14:**



ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ని బహుజన వాది డాక్టర్ వివేక్ పరామర్శించారు శుక్రవారం హైదరాబాద్ లోనివారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని, ప్రజల సమస్యలకి పై పోరాడాలని ఆకాంక్షించారు.

## ఖాజా మియా కుటుంబానికి చేయూత



**నర్సింహులపేట, జూన్ 14**

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు ముస్లిం కులస్తుడగు మహ్మద్ ఖాజా మియా బార్య సాబీరా బేగం ఇటీవల అనారోగ్యం తో మరణించడంతో మండల కేంద్రంలోని మస్జిదే మహబూబియా ముస్లిం కమిటీ సభ్యులు ఏకమై విరాళాలు సేకరించి రూపాయలు 17000 /- ఖాజా మియాకు శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు, మహబూబ్ ఖాన్, మై బాషా, నయీమ్ పాషా, సాజిద్, మస్తాన్, మున్వర్, ఇంతిహాస్, యాకూబ్ పాషా, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా రాత మారలేదు

**ఇందిరమ్మ ఇల్లు కోసం ఆశతో లబ్దిదారుడి ఆవేదన**

**సంస్థాన్ నారాయణపురం జూన్ 14**



ఎన్ని ప్రభుత్వాలు మారినా తమరాత మారడం లేదని సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల్ల పల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన పులకరం లింగస్వామి చెప్పారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తుందనుకుంటే నిరాశ ఎదురయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారింధీ ఈ ప్రభుత్వంలో అయినా సొంత ఇంటి కళ నెరవేరుతుందని ఆశపడ్డారు ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అర్హుల జాబితా లోను తమ పేరు లేదని వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హుఅనే లమనీ. తమ సొంతింటి కల నెరవేర్చాలని అధికారులను వేడుకున్నారు

## ఆపద ఫౌండేషన్ కార్యదర్శి భాజ అరుణ్‌కు ఉత్తమ అవార్డు

**ప్రధానం చేసిన నార్కట్పల్లి కామినేని డాక్టర్స్ యాజమాన్యం**

**నారాయణపురం, జూన్ 14:**



నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాల నుంచి నల్లగొండ పట్టణంలో నివాసం ఉంటూ తన వృత్తి నెరవేర్చుకుంటూ సమాజ సేవ చేయాలనే ఉత్సాహంతో యువతని ముందుకు నడిపిస్తున్న ఆపద ఫౌండేషన్ కార్యదర్శి భాజ అరుణ్ ఎంతోమంది రోగులకు ఆర్థిక సాయం చేస్తూ ఎల్లవేళలా వాళ్లకు అందుబాటులో ఉంటూ ఏ సమయంలో ఆయన ఇబ్బంది ఉన్న వాళ్ళకు ఆర్థిక సాయం చేస్తూ అతను ఇప్పటివరకు 500 తనకున్న పరిచయాలతో సార్ల రక్తం దానం చేస్తూ తన స్వయంగా 45 సార్ల రక్తాన్ని ఇచ్చి నల్గొండ పట్టణంలోనే మంచి పేరు ప్రఖ్యాంతాలు పొందిన అతనికి ఈరోజు నార్కట్పల్లి కామినేని యజమాన్యం ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది

## పనులను వేగవంతం చేయాలి

**ఖానాపూర్, జూన్ 14:**



వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సును సందర్శించడం జరిగింది. వివిధ రకాల పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాకాల సరస్సులోని ఉన్నటువంటి పాకాల బోటింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా నైట్ క్యాంపెయిన్, సీతాకోకచిలుక పార్క, చెరుకు ప్యాచ్, పిల్లలు ఆడుకునే ప్రాంతం వీటన్నిటిని పరిశీలించడం జరిగింది. ఈ సరస్సును అటవీ పర్యటక కేంద్రంగా అభివృద్ధి చెందాలని వారన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ నర్సంపేట రవి కిరణ్, డిఆర్ఓ అశోక్ నగర్ రేనా, ఎఫ్ బి ఓ బి రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్తో వ్యక్తి మృతి

**నర్సింహులపేట, జూన్. 14**

కరెంట్ షాక్తో వ్యక్తి మృతి చెందిన ఘటన డోర్నకల్లో చోటుచేసుకుంది. నరసింహులపేట మండలానికి చెందిన క్రాంతి కుమార్ జూనియర్ లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. డోర్నకల్ మండలంలో విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా 11 కేవీ కేబుల్ తగిలి మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలిసిన మృతుని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్, సభ్యులు

**జూన్ 14,ఎల్బీనగర్**



హైదరాబాద్లోని కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్, సభ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి శ్ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ నూతన పాలక మండలి సభ్యులు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తో పాటు ఈవో లావణ్య ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి ఆశీర్వచనాలు అందించారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

**శంషాబాద్, జూన్ 14:**



శంషాబాద్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ .విజయ్ .ఈ నేల 24 వ తేదీ పోలీస్ స్టేషన్ నందు విధులకు హాజరు అయి పాట్రోలింగ్ మొబైల్ నందు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తాను మరణించగా, అతని కుటుంబానికి శంషాబాద్ జోన్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి మొత్తం 15,00,000/బి రూపాయలు విజయ్ కుటుంబ సభ్యులకు శంషాబాద్ రాజేష్ , చేతుల మీదుగా అందజేశారు . ఈ కార్యక్రమంలో శంషాబాద్ అడిషనల్ డిసిపి పూర్ణచంద్ర , శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ షాద్ నగర్ ఏసిపి లక్మి నారాయణ, శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, అర్జీ ఐ ఇన్స్పెక్టర్ బాలరాజు, ఆర్ జి ఐ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ ఇతర పోలీస్ సిబ్బంది హాజరు ఇచ్చారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు

# సిఆర్‌పీఎఫ్ క్రీడా ఉత్సవాలు



**చర్ల, జూన్ 14 :**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్‌లో క్రీడా ఉత్సవాలు -2025ను ఛత్తీస్‌గఢ్ సెక్టార్ సి ఆర్ పీ ఎఫ్ తరపున 151 బెటాలియన్ నిర్వహిస్తోంది. సి జి సెక్టార్ ఐజి శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) నేతృవం లో శ్రీ సూరజ్‌పాల్ వర్మ, డి ఐ జి (ఒపీ ఎస్ ) కొంట అధ్వర్యం లో క్రీడా ఉత్సవాలు -2025ను 151 బిఎన్ సి ఆర్ పీ ఎఫ్ కమాండెంట్ శ్రీ రాజీవ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. క్రీడా ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అజయ్ కుమార్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శ్రీ అయోధ్య సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ సుజిత్ కుమార్ సుమన్ 151 బెటాలియన్ గెజిటెడ్ అధికారులు, సబార్డినేట్ అధికారులు, స్థానిక పోలీసులు, సి ఆర్ పీ ఎఫ్ జవాన్లు మరియు సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, ముఖియా మరియు పమేడ్ యువ మంచ్, వివిధ గ్రామాల నుండి క్రీడా ఉత్సవాల పోటీలో పాల్గొనే అన్ని జట్లు హాజరయ్యారు. నక్సల్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న ప్రతిభావంతులైన యువతను క్రీడల ద్వారా అనుసంధానించడం మరియు వారిని క్రీడల కోసం ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో, ఛత్తీస్‌గఢ్ సెక్టార్‌లోని ప్రతి బెటాలియన్ ద్వారా ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను ఎంపిక చేయడం ద్వారా జట్లు ఏర్పడ్డాయి. ఆ తరువాత, సెక్టార్ స్థాయిలో పోటీలో, రేంజ్ బీజాపూర్, రేంజ్ సుక్మా, రేంజ్ కొంటా నుండి రెండు జట్లు మరియు రేంజ్ దంతేవాడ మరియు జగదల్‌పూర్ నుండి ఒక జట్టు, మొత్తం 08 జట్లు, ఈ శ్రేణిలో విజేతలుగా నిలిచి ఆట చివరి దశకు చేరుకున్నాయి. ఈ పోటీని 151వ బెటాలియన్ పామెడ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 13/06/2025 నుండి 14/06/2025 వరకు నిర్వాయించబడ్డది. ఇందులో బాగంగా రెండు రోజులుగా జరిగిన ఫుట్‌బాల్ ఆటలో రేంజ్ బీజాపూర్ ఏ ఎఫ్ సి మరియు రేంజ్ సుక్మా ఫైనల్ కి చెరుకున్నాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రేంజ్ సుక్మా 131 బెటాలియన్ విజేతగా నిలిచింది. విజేత గా నిలిచిన రేంజ్ సుక్మా 131 బెటాలియన్ 1,00,000/- మరియు ట్రోఫీ, రన్నరప్ గా ఉన్న రేంజ్ బీజాపూర్ 214 బెటాలియన్ 50,000/- మరియూ ట్రోఫీ, రెండవ రన్నరప్ గా దంతెవాడ 230 బెటాలియన్ 25,000/- మరియు ట్రోఫీ శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) ,సి జి సెక్టార్ వారి చేతుల మధ్య ట్రోఫీ మరియు నగదు బహుమతి ప్రదానం చేసారు. అలాగే శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) ,సి జి సెక్టార్ మాట్లాడుతు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకు, యువత అవగాహనను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సి ఆర్ పీ ఎఫ్ క్రీడా ఉత్సవం నిర్వహిస్తారు.క్రీడల గురించి అవగాహన కల్పించడంలో మరియు గ్రామీణ యువతను జన జీవన స్రవంతి లో అనుసంధానించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది అని అన్నారు.

# ఓ నాన్న ...నీ మనసే వెన్న...

**చర్ల, జూన్ 14 :**



“మాతృదేవోభవ “ “పితృదేవోభవ” “ఆచార్యదేవోభవ” ఈ మూడు శ్లోకాలు మన అందరి జీవితాల్లో అతి ముఖ్యమైనవి. మనందరికీ తల్లి తర్వాత అంతటి ముఖ్యమైన వారు ఎవరన్నా ఉన్నారంటే అది నాన్న.. అమ్మ నవమాసాలు మోసి మనల్ని కంటే మనల్ని చేయి పట్టి నడిపించేది నాన్న మాత్రమే అమ్మ కంటే పాలు పట్టేది నాన్నే అందుకే అంటారు “ఓ నాన్న నీ మనసే వెన్న “అని పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి తన బాధను కళ్ళల్లో నింపుకొని పిల్లలతో ఆనందంగా ఉండేది నాన్న ఒక్కడే తన గురించి కూడా ఆలోచించకుండా అహర్నిశలు తన పిల్లల గురించి ఆలోచించేది నాన్న ఒక్కడే. తాను తిన్నా పస్తులు ఉన్నా తన పిల్లల కడుపు నిండితే చాలని తన పిల్లలకు ఆకలి బాధ తెలియకుండా ఉండేందుకు శ్రమించే వాడే నాన్న. తాను ముళ్ల బాటలో నడిచిన తమ పిల్లలకు పాదరక్షలు ఇచ్చేది నాన్నే.. తమ పిల్లల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం కష్టపడి వారి విజయాలతో సంతోషపడేది నాన్న ఒక్కడే .మనందరి జీవితాల్లో అమ్మ ఎంత ముఖ్యమైనదో నాన్న కూడా అంత ముఖ్యమైన వాడు నాన్న . తాను సాధించలేని తాను నెరవేర్చలేని పనులను తన పిల్లలతో నెరవేర్చే లాగా కష్టపడి వారి అభివృద్ధిలో పగలు రేయి కష్టపడి తన కలలను తమ పిల్లలతో సాకారం చేసుకునేది నాన్న ఒక్కడే. ఈ ప్రపంచంలో వెలకట్టలేని ప్రేమలలో నాన్న ప్రేమ కూడా ఒకటి .తమ పిల్లల సంతోషాన్ని చూసి మురిసిపోయేది నాన్న ఒక్కడే తమ పిల్లల అభివృద్ధిని పక్కన వారు పొగుడుతూ ఉంటే పుత్రోత్సాహంతో పొంగిపోయేది నాన్నే .ఇలా తెర వెనక మన విజయాలకు మన అభివృద్ధికి అభ్యున్నతికి వెన్నుదండుగా ఉండి మనల్ని చేయి పట్టి నడిపించేది నాన్నే. ఈ అనంత కోటి ప్రపంచంలో జాతులు ఏదైనా అవి మనుషులైనా జంతువులైన తండ్రి చూపించే ప్రేమ ఒక్కటే పిల్లల పట్ల చూపించే ప్రేమ ఒకటే అమ్మ ప్రేమ కనిపిస్తుంది నాన్న ప్రేమ కనపడదు నాన్న ప్రేమ పిల్లల భవిష్యత్తుకి బాటలుగా నడిపిస్తుంది. జీవితంలో ఎంతో ముఖ్య వ్యక్తుల్లో మొదట అమ్మ, తర్వాత నాన్నే.. నాన్న అంటే గౌరవం, బాధ్యత, ఎనలేని ప్రేమ. మనల్ని ప్రేమిస్తూనే మన ఎదుగుదలకోసం లేని కోపాన్ని ప్రదర్శిస్తాడు. జన్మ జన్మలెత్తినా తండ్రి రుణం తీర్చుకోలేం. ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలొచ్చినా జీవన ప్రయాణాన్ని సాగిస్తూ తన పిల్లల కోసం సర్వస్వాన్ని త్యాగం చేస్తూ బయటి బాధలన్నింటిని ఇంట్లో కనిపించకుండా చేస్తూ ఓ రకంగా హుందాగా, గంభీరంగా ఉంటూనే ఒక్కడే బతుకు భారాన్ని అనుభవిస్తాడు. అమ్మ పడే కష్టాలను మనం చూడగలం. కానీ, నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు నాన్న. చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకుని మన అభివృద్ధికి పునాది వేస్తాడు నాన్న . కానీ నాన్న వయసు వచ్చే వరకూ తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది. అమ్మ గారం చేస్తే నాన్న పిల్లల ఉన్నతికి కఠినంగా ఉంటాడు . ఇంతటి ప్రేమ చూపించే నాన్న కోసం ఒక్కరోజు అంకితం చేయలేమా.. ఆయన అలా కఠవుగా ఉంటారు కాబట్టే చాలా మంది నాన్న భయంతో ఎదిగి జీవితంలో ఎలాంటి భయాలు లేకుండా బతుకుతున్నారు మరి. అందుకే, నాన్న చేసిన త్యాగాలకి ప్రతీకగానే ఆయనికి ఓ రోజుని అంకితం చేద్దాం. మారుతున్న కాలానుగుణంగా చిన్నప్పటి నుంచి నాన్న నుంచి పొందుతున్న ప్రేమని మనం పెరిగి పెద్దయ్యాక అభివృద్ధిలోకి వచ్చిన తరువాత ఆ ప్రేమని మన నాన్నకి ఇవ్వలేని పరిస్థితిలో ఉంటున్నాం. నాన్న మన కోసం అహర్నిశలు కష్టపడి తన కోరికలను కూడా చంపుకొని మనకోసం ప్రేమ చూపిస్తే మనం పెరిగి పెద్దయ్యాక వారికి ప్రేమను చూపించాల్సింది బదులు వృద్ధాశ్రమాలను చూపిస్తున్నాం .వృద్ధాశ్రమాల్లో వారి బాధకి ఒక రకంగా కారణమవుతున్నాము కావున ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను ప్రేమిస్తూ తమ భవిష్యత్తుకు పునాదులు వేసిన తల్లికి తండ్రికి సరైన గౌరవం ఇస్తూ వారి సంతోషాలకి పాటుపడాలని కోరుకుంటూ ప్రపంచంలో ఉన్న ప్రతి తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ తండ్రుల యొక్క ఆనందానికి పిల్లలు కారణమవ్వాలని అహర్నిశలు కష్టపడిన ఎందరో తండ్రులకు తమ పిల్లలు చిరునవ్వులు అందించాలని కోరుకుంటున్నాం.

# నేషనల్ పార్క్ ఎన్కౌంటర్ పై మావోయిస్టులు లేఖ విడుదల

**చర్ల, జూన్ 14 :**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లోని మావోయిస్టుల పశ్చిమ బస్తర్ విభాగం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది మరియు ఈ ఎన్‌కౌంటర్‌లో జరిగిన నష్టాలను బహిరంగంగా వెల్లడించింది. ప్రెస్ నోట్‌లో, 7 మంది సహచరులు మరణించారని మావోయిస్టులు అంగీకరించారు. పోలీసులు మావోయిస్టులను సజీవంగా పట్టుకుని చంపారని కూడా వారు ఆరోపించారు. బీజాపూర్‌లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో జూన్ 5, 6 , 7 తేదీల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఏడుగురు మావోయిస్టులను హతమార్చినట్లు భద్రతా దళాలు పేర్కొన్నారు. ఈ నక్సల్ వ్యతిరేక ఆపరేషన్


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
पश्चिम बस्तर डिविजन कमेटी
प्रेस वक्तव्य
दिनांक:- 13/6/2025

మూడు రోజుల పాటు కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో, సైనికులు పెద్ద కేడర్ మావోయిస్టులను హతమార్చడంలో విజయం సాధించారు. మావోయిస్టుల పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ సహా మొత్తం ఏడుగురు మావోయిస్టుల హత్య నిర్ధారించబడింది. దీనితో పాటు, మావోయిస్టులు దళంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు మరియు అరపల్లి మరియు అన్నపూర్ గ్రామాల నుండి రెండు డజన్లకు పైగా గ్రామస్తులను అరెస్టు చేశారని మరియు ఈ సమాచారం ఇంకా బహిరంగంగా ప్రకటించబడలేదని చెప్పారు.

## వనవాసి పరిషత్‌కి బియ్యం,టవల్స్ వితరణ



**చర్ల,జూన్ 14:**
చర్ల మండలంలో గల వనవాసీ నిలయంకు శనివారం బియ్యం, టవల్స్ వితరణ చేసారు . ఆదివాసీ విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు వసతిని కల్పిస్తున్న చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు ఆయిల్ బంక్ ఏరియా శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ అర్చకులు అక్కిరాజు వెంకటేశ్వరరావు 30 కేజీల బియ్యం, 30 టవల్స్ ను అందచేసారు. శనివారం నిలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వీటిని వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, చర్ల ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కుమారికి అందచేసారు. ఆదివాసీ విద్యార్థుల కొరకు బియ్యం, టవల్స్ అందచేసిన అర్చకునికి నిలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమం

**చర్ల, జూన్ 14 :**



చర్ల మండలంలో శనివారం విజయ కాలనీలో డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం నిర్వహించటం జరిగినది. ఈ హెల్త్ మేళా లో రక్త దానం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా కౌమార దశలో ఉన్న పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ వచ్చి అంగన్వాడీలో పల్లి పట్టీలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక మాట్లాడుతూ అందరూ రక్త దానం గురించి అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా చక్కటి పోషకాహారం పండ్లు ,ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ హెల్త్ ప్రొవైడర్ శిరీష,తులసి,హెల్త్ అసిస్టెంట్ స్వరూప,అంగన్వాడీ టీచర్ పద్మ వతి ,ఆశ కార్య కర్త ఉషారాణి పాల్గొనారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి

**పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ . తెల్లం వెంకటరావు**



**చర్ల, జూన్ 14 :**
చర్ల మండలం దేవరపల్లి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారి సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు-వెలుగు

# రక్తపోటు వచ్చిందంటే...
# మందు బిళ్ళ మింగాలా..

**- అధిక రక్తపోటు ను ఎలా నియంత్రించుకోవాలి - ఆహార నియమాలు తప్పకుండా పాటించాలి**

**- అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్: కారణాలు - డాక్టర్ జగదీశ్వర్, ఆర్ ఎం ఓ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (జి జి హెచ్) గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్**

**కురవి, జూన్ 14**
ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి 35, 45 సంవత్సరాలు నిండకముందే రోగాల బారిన పడుతున్నారు, హాస్పిటల్ కు వెళ్లితే వేలల్లోనే ఖర్చు అవుతుంది, చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో రోగాలు చుట్టుముడుతూ ఉంటున్న తరుణంలో ఏమిచేయాలో తెలియక సతమతమవుతున్న ప్రజలకు, రోగాలను ఎలా నివారించుకోవాలి మందులు తోటేనా, ఆహార నియమాలు పాటించి రుగ్మతలు తగ్గించుకోవచ్చా, అనే వాటి మీద డాక్టర్ జగదీశ్వర్ ఆర్ ఎం ఓ, ప్రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, వారి సలహాలు సూచనలతో ఆరోగ్యాన్ని క్షేమంగా ఉంచుకుందాం, ప్రస్తుతానికి హై బ్లడ్ ప్రెషర్, గురించి డాక్టర్ జగదీశ్వర్ ను అడిగి తెలుసుకుందాం,

**బిబి అధిక రక్తపోటు ఎలా వస్తుంది ?**
అధిక రక్త పీడనం అనేది ధమని గోడలపై రక్త ప్రసరణ యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది త్వరగా లేదా తరువాత ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. రక్తపోటును గుండె పంప్ చేసే రక్తం మరియు మీ ధమనులలో దానికి నిరోధకత మొత్తం రెండింటి ద్వారా కనుగొనబడుతుంది. మీ గుండెలో ఎక్కువ రక్తం పంప్ చేయబడినప్పుడు మరియు మీ ధమనులు ఇరుకైనప్పుడు, మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు అని అర్థం. రక్తపోటు నియంత్రిత లేక, అధిక రక్తపోటు తో మీ గుండె వైఫల్యం మరియు మిట్రల్ వాల్వ్ రుగ్మతలతో సహా తీవ్రమైన ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**హై బ్లడ్ ప్రెజర్ ట్రిగ్గర్స్ అంటే ఏమిటి?**
అనారోగ్యకరమైన ఆహారం, నిశ్చల జీవనశైలి, నిరంతర టెన్షన్ లేదా ఒత్తిడి, అధిక బిపి యొక్క కుటుంబ చరిత్ర మరియు ఊబకాయం అధిక బరువు (అధిక బిఎంఐ) వంటి చెడు అనారోగ్యకరమైన జీవనశైలి అధిక బిపి ని ప్రేరేపించే కొన్ని కారకాలు, అనారోగ్య జీవనశైలి వీటిని కలిగి ఉంటుంది.

**హైపర్ టెన్షన్ అంటే ఏమిటి?**
రక్తపోటులో గుండె పంప్ చేసే రక్తం మరియు మీ ధమనులకు ప్రసరించే రక్తం మొత్తం ఉంటుంది. అధిక రక్తపోటు ఉన్న వ్యక్తికి అసాధారణమైన రక్త ప్రసరణ ఉంటుంది, ఇక్కడ గుండె అధిక రక్తాన్ని ధమనులకు పంపుతుంది, రోగికి హై బిపి ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది. ఎటువంటి లక్షణాలు లేకుండా, ఒక వ్యక్తి చాలా సంవత్సరాలు అధిక రక్తపోటుతో బాధపడవచ్చు. లక్షణాలు లేకపోయినా, గుండె నాళాలకు ఎల్లప్పుడూ ప్రమాదం ఉంటుంది, ఇది స్ట్రోక్ లేదా గుండెపోటు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

**హైపర్ టెన్షన్ కు దారితీసే ప్రధాన కారణం**
హైపర్‌టెన్షన్‌కు దారితీసే ప్రధాన కారకాల్లో ఒకటి జీవనశైలి రుగ్మత. ప్రజలు నిద్ర, ఆహారం, వ్యాయామం, ఒత్తిడి మరియు పనితో సహా జీవితంలోని దాదాపు అన్ని అంశాలతో ఆడుతున్నారు. మన రక్తపోటు ఈ విషయాలన్నింటికీ ప్రతిస్పందిస్తుంది మరియు అది చివరికి రక్తపోటుకు దారితీస్తుంది.

**అధిక రక్తపోటు రకాలు (అధిక రక్తపోటు)**
అధిక రక్తపోటు రెండు రకాలు, ప్రాథమిక (లేదా అవసరమైన) రక్తపోటు మరియు ద్వితీయ రక్తపోటు.

**ప్రాథమిక రక్తపోటు**
చాలా మందికి, ఎక్కువగా పెద్దలకు, అధిక బిపి కి గుర్తించదగిన కారణం లేదు. ఈ రకాన్ని ప్రాథమిక (లేదా అవసరమైన) రక్తపోటు అని పిలుస్తారు, ఇది చాలా సంవత్సరాలుగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది.

**సెకండరీ హైపర్ టెన్షన్**
కొందరికి, అధిక రక్తపోటు అనేది అంతర్లీన పరిస్థితి వల్ల వస్తుంది. ఈ రకాన్ని సెకండరీ హైపర్‌టెన్షన్ అంటారు . సెకండరీ హైపర్‌టెన్షన్ అకస్మాత్తుగా కనిపిస్తుంది మరియు ప్రైమరీ హైపర్‌టెన్షన్‌తో పోలిస్తే అధిక రక్తపోటును కలిగిస్తుంది. అనేక పరిస్థితులు మరియు మందులు సెకండరీ హైపర్‌టెన్షన్‌కు కారణం కావచ్చు

**హైపర్ టెన్షన్ యొక్క సాధ్యమైన లక్షణాలు ఏమిటి?**
తీవ్రమైన తలనొప్పి



శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
క్రమరహిత హృదయ స్పందన
ఛాతీ కొట్టుకుంటోంది గందరగోళం
దృష్టి సమస్యలు అలసట
అసాధారణ ఛాతీ నొప్పి
చెమటతో కూడిన మెడ మరియు చెవులు.

### బీపీ తగ్గాలంటే ...
అధిక బరువు తగ్గండి.జీవనసైలిలో మార్పులు చేసుకోండి. టెన్షన్, ఒత్తిడి తగ్గించండి.కొలస్ట్రాల్ తగ్గించుకోండి. ప్రతి రోజు వ్యాయామం చేయండి యోగ చేయాలి 7/8 గంటల నిద్ర పోవాలి. మద్యపానం, దుమపాణం ఆపేయాలి, సిరి ధాన్యాలు, ఓట్స్, పండ్లు, డార్క్ చక్లేట్, బ్లాక్ టీ, గ్రీన్ టీ, కూరగాయలు, సొరకాయ, ఇలాంటి ఆహారాలు ముఖ్యంగ తీసుకోవాలి, ఎటువంటి ఆహారం తీసుకున్న మీరు నిద్ర పోయేసరికి ఆకలి వేయాలి అప్పుడే ఆరోగ్యం గా వుంటారు. రాత్రి పూట 7నుండి 8 గంటల లోపు ఆహారం తినాలి (తీసుకోవాలి)లేక మాను కోండి, లేదంటే పండ్లు, మజ్జిగ తాగాలి అని డాక్టర్ తెలిపారు . గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ (జర్నలిస్టులకు కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాము, అందిస్తాము అని చెప్పేందుకు సంతోషిస్తు న్నాము అని డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు.

# మోటర్ రిపేరులో అధికారుల నిర్లక్ష్యం తగదు

కేసముద్రం, జూన్ 14:
వాటర్ ట్యాంక్ మోటార్ రిపేర్ చేయడంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం తగదని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంకు ద్వారా దాదాపు 30 కుటుంబాలకు నీరు అందేది అన్నారు. వాటర్ ట్యాంక్ మోటరు రిపేర్ కు వచ్చి దాదాపు రెండు నెలలు గడిచిన నేటికీ రిపేరు చేయకపోవడంతో వాటర్ ట్యాంక్ పై ఆధారపడ్డ కుటుంబాలు నీళ్ల కోసం నాన కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసిన స్పందించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న అధికారులు నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ మోటార్ ను రిపేర్ చేసి ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దండు శరత్, శ్రీను, సుహాసిని, సరిత, విజయ, ప్రియాంక, సరిత, సుధామణి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కాగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి - ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్**

**బయ్యారం, జూన్ 14 :**
ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) బయ్యారం మండల అధ్యక్షురాలు బోల్లం సోమక్క అధ్యక్షతన వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వుకే పద్మ మాట్లాడుతూ. అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళ జాతి కంపెనీలకు ఇవ్వటం కోసమే ఆదివాసీలను మావోయిస్టులను హతమార్చున్నారని ధ్వజమె త్తారు. భారత రాజ్యాంగం పేర్కొన్న హక్కులను కూడా అమలు చేయకుండా ప్రజాస్వామ్య హక్కులను కూడా అరంచి వేస్తూ నిర్బంధకాండ ను ఉపయోగిస్తూ అమాయకులైన ఆదివాసుల పైన యుద్ధం చేస్తూ ఆదివాసుల మనుగడకు ప్రశ్నర్థకం చేస్తూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్.ఎస్.ఎస్.బిజెపి మతోన్మాద మోడీ సర్కార్.అమిషాలు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులను కాపాడుతామని చెప్పిన మాటలు ఆచారణకు నోచుకోవడం లేదని విమర్శించారు. మావో యిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వానికి చర్చలకు మేము సిద్ధమని లేఖలు రాసిన స్పందించకుండా మేధావులు ప్రజాస్వామ్యవాదులు పౌర హక్కుల సంఘాలు విజ్ఞప్తి చేసిన మోడీ సర్కార్ కు ఏమాత్రం పట్టించుకోకుండా వాటి గురించి ఆలోచించకుండా ఇదేచగా నిర్బంధ కాండ ను ఉపయోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణన్ని నెలకొల్పుతోందని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఎన్కౌంటర్లకు స్వస్తి పలకాలనీ బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని వారుడిమాండ్ చేశారు. శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17వ తారీకున హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ మండల ప్రధాన కార్యదర్శి చింతలక్ష్మి. సేగం సమ్మక్క. కొౌక్కు లక్ష్మి.పోలే బోయిన అనసూర్య.చందు విజయ. బౌరోజుగౌతమి. ముదిచెట్టి లక్ష్మి. సింగ్ సుభద్ర పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాతల చిత్రపటానికి క్షీరాభిషేకం..

**కేసముద్రం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు మంజూరు చేయడం అభినందనీయం**

**కేసముద్రం,జూన్ 14:**
కేసముద్రం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం లో అభివృద్ధి ప్రదాతలు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నూతనంగా కేసముద్రం మున్సిపాలిటీని ఏర్పాటు చేయడమే కాకుండా మునిసిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాలలో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం అభినందనీయమని, కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గతంలో పాలిటెక్నిక్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, అగ్నిమాపక కేంద్రాన్ని బైపాస్ రోడ్డును అంబేద్కర్ సెంటర్ నుండి కోరుకొండ పల్లి క్రాస్ రోడ్డు వరకు ఆర్ అండ్ బి రోడ్డును, 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం హర్షనీయమని, అలానే మహబూబాబాద్ నియోజకవర్గానికి స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కృషితో నియోజకవర్గానికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీఎంను కోరగానే వెంటనే సానుకూలంగా స్పందించి అదనంగా వెయ్యి ఇళ్లను మంజూరు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యం శ్రీనివాస్ రెడ్డి ,జన్ను కట్టయ్య, సామ సుధాకర్ రెడ్డి, మందుల కృష్ణమూర్తి, వేల్పుకొండ ఏలియా, కుదారి నాగబాబు, లకావత్ బాలునాయక్, భోగం రమాదేవి, కుక్కముడి యాకయ్య పాల్గొన్నారు.



# పేరుకు నోచుకోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**అయోమయంలో ప్రజలు..**

**పట్టించుకోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని**






**ఖానాపూర్, జూన్,14:**
ఖానాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నికి పేరు లేని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలోని నిత్యం ప్రజలు తిరుగుతున్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎక్కడ ఉందో తెలియలేక పోతుంది. నిత్యం అదే దారి నుండి ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న వైద్యులకు పేరు లేని బోర్డు కనబడటం లేదని ప్రజలు అనుకుంటున్నారు. వెంటనే సంబంధిత వైద్యాధికారిని స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు అప్రమత్తతో అవగాహన**

**కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్**



**యాదాద్రి, జూన్ 15**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వ్యాధి నిరోధక టీకాలు తిమోపాస్ బ్లీచింగ్ పౌడర్ లు నిల్వ వున్నా నీటి వద్ద వేయించుకోవాలని దోమలు ఈగలు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పెంపొందించుకోవాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం సబ్ యూనిట్ పరిధిలోని కంకర బోర్డు లో వ్యాధి నిరోధక టీకాలు పరిశీలించి అలాగే ఈ సీజన్లో వచ్చే వ్యాధులను అరికట్టాలని తిమోపాస్ బ్లీచింగ్ పౌడర్ వేయించాలన్నారు. ఈ కాలంలో మలేరియా డెంగు చికెన్ గున్యా వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున వాటిని అరి కట్టడానికి ఇంటింటి సర్వే చేయించాలని అలాగే దోమతెరలు వాడాలన్నారు ఈ కాలంలో ఈగలు అభివృద్ధి చెందకుండా ఈగల మందు చల్లించాలన్నారు ముందస్తు చర్యలు తీసుకున్నట్లయితే సీజనల్ వ్యాధులు అరికట్టొచ్చని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీనదయావతి అశ్విని అంగన్వాడీ టీచర్ వసంత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**యాదాద్రి రామన్నపేట: జూన్ 14**
రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ కరెంట్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపలని రజాకాల సమస్యలు పరిష్కారంకై 17 న జరిగే ఇందిరా పార్కు ముందు ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షుడు కొండూరి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రహదారి భవనం ముందు మండల రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులతో కలసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా రజక వృత్తిదారులకు జి.వొ 2ప్రకారం 250యూనిట్లు ఉచిత కరెంటు పథకంతో కనెక్షన్ ఇచ్చి విద్యుత్ శాఖకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటంతో కరెంటోళ్ళు రజక వృత్తిదారులను వేధింపులకు గురించేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల తీగలు కట్ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మోడరన్ దోబీ ఘాట్ నిర్మించి పెండింగ్లో ఉన్న రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని జరిగే మహా ధర్నాకు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, బోనగిరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అక్కెనపల్లి లింగయ్య, మంద్ర మల్లేష్, భూపాల్, గోలి స్వామి, భాతారాజు దుర్గయ్య, నెమనంది అంజయ్య, దావనూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నిరుపేదల జీవితాల్లో ఆనందం చూపడమే మా లక్ష్యం**


**ఏఎంసీచైర్మన్ గంట సంజీవరెడ్డి**

**కేసముద్రం, జూన్ 14:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కలవల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను 34 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే మా లక్ష్యమని, ఇల్లు అనేది ప్రతి మనిషి కల ఆ కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథక లక్ష్యం.. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, పొడిటి దినేష్, చింతనూరి చిన్న వెంకన్న, గంగరాజు, యుగేందర్, బొడ్డు బిక్షం, అరిపెల్లి యాకయ్య, లచ్చయ్య, శేఖర్ రెడ్డి, చంద్రం, సామల చందు, నరేందర్, ఓరుగంటి శ్రీను, నలమాస వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !





**హైద్రాబాద్ :** విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేకసమస్యలను... అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు. ఈ దశలో భారతదేశం స్వాతంత్య్రోత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడేపోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్ర్యం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్ర్యం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్ర్యానికి ముందు అర్థ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన – అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడి దారులకు అనుకూలంగా లొంగి వుండేటు వంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి. ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది. ఇన్నేళ్ల తర్వాత కూడా, ప్రజారోగ్యంపై పెట్టే ఖర్చు జిడిపిలో కేవలం ఒకే ఒక్క శాతంగా వుంది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగనిర్ణాయక అసెంబ్లీలో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పొరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందు పరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్బంధాన్ని ఎదుర్కొంటున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పోరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డా, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు !

**హైద్రాబాద్ :** విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్ధతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేడుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# నియంతృత్వంపై తిరుగుబాటు !

**హైద్రాబాద్ :** శ్రీలంక తరవాత బంగ్లాదేశ్..ఈ రెండు దేశాలు ప్రపంచానికి ఓ పాఠం చెప్పాయి. నేతల నియంతృత్వ ధోరణలు..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని తీరును ప్రపంచానికి తెలియచేశాయి. చరిత్ర తిరగేస్తే..నియంతలకు స్థానం లేదని ఎప్పుడూ నిరూపిస్తూనే ఉంది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా నియతృత్వ పోకడలు ఆమెనే గద్దె దించాయి. దేశ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారికి రిజర్వేషన్ల పేరుతో తన పార్టీ వారికి లబ్ది చేకూర్చే విధంగా చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా మొండిగా, నిరంకుశంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల కోటాను తగ్గించినా ప్రజల్లో ఆగ్రహం చల్లారలేదు. దీనికితోడు నేత విలాసాలకు అలవాటు పడుతున్నా రు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. అదే బంగ్లాదేశ్‌లో తిరుగు బాటుకు బీజం వేసింది. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను పొరుగుదేశాలు, స్నేహితులు గమనిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసన షేక్ హసీనా గతంలో సంక్షోభాలను ఎదుర్కొన్నట్లుగానే ఈ సమస్యను కూడా పరిష్కరించగలరా అని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎందుకంటే పరిస్థితులు దిగజారుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బతుకుజీవుడా అంటే దేశం విడిచి పెట్టా పారిపోవాల్సి వచ్చింది. గతంలో శ్రీలంక ప్రధాని కూడా ఇలాగే పారిపోయారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతమైన, విశ్వసనీయమైన ఎన్నికల ద్వారా 2009లో షేకహేసీనా అధికారం చేపట్టారు. అయితే ఆ తర్వాత 2014, 2018 మరియు 2024లో ఎన్నికలు వివాదాస్పద మైనప్పటికీ.. అధికారాన్ని చేపట్టారు. తన తండ్రి షేక్ ముజీబ్ర్ రహమాన్ ప్రతిష్టను అడ్డం పెట్టుకుని ఆమె రాజ్యమేలారు. అయితే దేశంలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. 15 ఏళ్ల సుదీర్ఘపాలనను ముగిస్తూ సోమవారం ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో కోటాను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసనలు వేగంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. స్వదేశంలో విదేశాలలో షేక్ హసీనా సాధించిన ఆర్థికాభి వృద్ధిని కప్పిపుచ్చుతూ, ఆమె నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతిపై అంసతృప్తిని బహిర్గతం చేశాయి. ఓవైపు దేశంలో ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను హరించివేస్తూ, మరోవైపు ఆర్థిక పురోగతి సాధించినంత మాత్రాన ఆ నేత ప్రజాదరణను పొందలేరని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వేషన్ల కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలు, వివాదాస్పద రాజకీయ పరిణామాలుగా మారాయి. అయితే ఈ నిరసనలను అణచివేసేందుకు ఆమె సైన్యాన్ని రంగంలోకి దింపారు. దీనిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. కర్ఫ్యూ, షూట్ ఎట్ సైట్ ఆదేశాలు, ఇంటర్నెట్‌పై నిషేధం ఉద్యమాలను మరింత ఉధృతం చేశాయి. ప్రదర్శనకారులను 'రజాకార్లు' అని హసీనా పేర్కొనడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ ఉద్యమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సామాజిక సంస్థలు సహా సమాజం లోని విభిన్న వర్గాలు మద్దతు ప్ర కటించాయి. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు ప్రధానితో చర్చలకు విద్యార్థులు నిరాకరించారు. ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను తుంగలో తొక్కి కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చే నేతలకు షేక్ హసీనా పతనం ఉదాహరణగా నిలిచింది. ఆమె తండ్రి జైలు శిక్ష అనుభవించినప్పటికీ దేశం విడిచి పారిపోలేదు. హసీనా నిష్క్రమణ బంగ్లాదేశ్ రాజకీయాల్లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. హసీనా తన పదవికాలంలో లిఖించదగిన ఆర్థికాభివృద్ధి ని సాధించారు. ప్రపంచం లోనే అత్యంత పేదరిక దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ..ఆమె హయాంలో ఆ ప్రాంతంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ గా రూపాంతరం చెందింది. పొరుగునే ఉన్న భారతదేశాన్ని కూడా అధిగమిం చింది. దశాబ్ద కాలంలో దేశ తలసరి ఆదాయం మూడింతలైంది. గడిచిన 20 ఏళ్లలో దేశంలో 25 మిలియన్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. హసీనా ప్రభుత్వం దేశీయ నిధులు, రుణాలు అభివృద్ధి నిధుల సాయంతో గంగానదిపై 2.9 బిలియన్ డాలర్ల పద్మ వంతెనవంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టారు. అయితే ఈ ఆర్థికాభివృద్ధి గణనీమైన ఖర్చుతో కూడుకుంది. దీంతో 2014, 2018 మరియు 2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు తక్కువ ఓటింగ్, హింస, ప్రతిపక్ష పార్టీల బహిష్కరణల మధ్య జరిగాయి. భయం,అణచివేత వాతావరణాన్ని సృష్టించి, నియంత్రణను కొనసాగించడానికి హసీనా ప్రభుత్వం పూర్తి సైన్యాన్ని వినియోగించింది. 2018లో అమలు చేసిన డిజిటల్ భద్రతా చట్టం విమర్శకుల గొంతుకను అణిచివేసేందుకు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వానికి, అధికార పార్టీ కార్యకర్తలకు



శక్తివంతమైన ఆయుధంగా మారింది. పత్రికా స్వేచ్ఛ దెబ్బతినింది. హసీనా తన అధికార స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పౌర హక్కులు, క్రమపద్ధతిలో అణచివేసారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ప్రజలమధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. బ్యాంకు మోసాలు పెరిగాయి. రుణ ఎగవేతదారుల జాబితా పెరిగింది. సిఎల్‌సి పవర్, వెస్ట్రన్ మెరైన్ షిప్‌యార్డ్ రెమెక్స్ ఫుట్‌వేర్ వంటి కంపెనీలు దీవాలతీసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. 965 కోట్ల నుండి 1,649 కోట్ల బంగ్లాదేశ్ టాకాల వరకు మొండి బకాయిలు పెరిగాయి. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రబలమైన అవినీతి, మొత్తం ఆర్థిక పురోగతి ఉన్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోసింది. నియంతలకు ఇది గుణపాఠం కావాలి. ఒంటెద్దు పోకడలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికైనా ప్రజల్లో తిరుగుబాటుకు కారణమవుతాయి. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాదని తీసుకునే నిర్ణయాలు నిలబడవనడానికి బంగ్లాదేశం ప్రత్యక్ష ఉదాహరణ.

# పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ధి కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

## మేడిపండు చందంగా

# చిత్రపరిశ్రమ !

**హైదరాబాద్ :**



చిత్ర పరిశ్రమ..అది దేశంలో ఏభాషలో అయినా కావచ్చు..ఆడవాళ్లను లొంగదీసుకోకుండా నడిచిన దాఖలాలు లేవు. చిత్రపరిశ్రమలోకి ఉత్సాహంగా వచ్చిన మగువలను మృగాళ్లు..వదలడం లేదు. అక్కడ విలువలు మృగ్యం. మగ పెత్తనమే ఎక్కువ. ఆడవాళ్లంటే నీచాతినీచంగా వ్యవహరిస్తున్న ఘటనలు ఎన్నో చూశాం. ఓ రకంగా సమాజంలో మగసామ్రాజ్యం ఎక్కడైనా ఉందంటే అది చిత్ర పరిశ్రమ అని చెప్పక తప్పదు. ఇలీవల మాలీవుడ్ అంటే..మళయాలంలో కాస్ట్‌కౌచింగ్ దుమారం రేపింది. కేరళలో జస్టిస్ హేమ కమిటీ నివేదిక తర్వాత ఒక్కసారిగా అగ్నిపర్వతం బద్ధలయ్యింది. అక్కడ జరుగుతున్న దారుణాలు బయటపడ్డాయి. నీతి వాక్యాలు వల్లించే వారి బండారం బయటపడింది. అమ్మ కమిటీకి మోహన్ లాల్ రాజీనామా చేశారు. వాడుకోవడం ...వదిలేయడం చిత్రపరిశ్రమలో షరామామూలు అన్న ప్రచారం ఉండనే ఉంది. ఈ క్రమంలో వివిధ సినీ కమిటీల బాధ్యులు లైంగిక వేధింపుల, దాడుల ఆరోపణలని ఎదుర్కొని రాజీనామా చేశారు. కొంతమందిపై కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ చిత్ర పరిశ్రమలోని స్త్రీల పని పరిస్థితులు బాగుచెయ్యటానికి అనేక కొత్త సూచనలు చేస్తున్నారు. ప్రభుత్వం విధిలేని పరిస్థితిలో కార్యాచరణకు పూనుకుంది. ఇదే క్రమంలో నటీమణులు ఒక్కొక్కరుగా తమకు జరిగిన అనుభవాలను, బాధలను బయటపెడుతున్నారు. నిజానికి ఆడవాళ్లు ధైర్యం చేసి చిత్రపరిశ్రమలోకి రాకుంటే...విర్రవీగుతున్న మగాళ్లు ఏమవుతారు. ఆడవేశాలు కూడా వారే వేసుకుంటారా అన్నది ఆలోచన చేయాలి. స్త్రీలు భీష్మించుకుని చిత్రరంగంలోకి రాకుంటే ..డ్రామా కంపెనీల్లాగా చిత్రపరిశరమ దుర్గతిని ఎదుర్కోక తప్పదు. నీతి వాక్యాలు వల్లిచే హీరోలు, నిర్మాతలు, దర్శకులు దీనిపై ఆలోచన చేయాలి. చిత్రపరిశ్రమను ఆదర్శం గా నిలపడానికి కృషి చేయాలి. పని స్థలాల్లో స్త్రీల లైంగిక వేధింపుల గురించి తెలుగు సమాజాల్లో జరుగుతున్న చర్చ దేశంలో ఇతర చోట్ల జరుగుతున్న చర్చలకి పూర్తి వ్యతిరేకంగా ఉంది. బెంగాల్‌లో ఆర్‌జి కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటన తర్వాత ఆ రాష్ట్రంలో హింసా సంస్కృతి గురించే కాకుండా, పని స్థలాల్లో లైంగిక వేధింపులు, దాడుల్ని సమర్థించే సంస్కృతి గురించి అందరూ మాట్లాడుతున్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎంతోమంది వాదిస్తున్నారు. అయితే ఎన్ని ఘటనలు జరుగుతున్న..కుక్కతోక వంకర అన్న చందంగా మన దగ్గర మాత్రం ఇలాంటి చర్చలు జరగటం లేదు. పరిశ్రమలో ఆడవాళ్ళ పని పరిస్థితుల గురించి అస్సలు ఎవ్వరూ మాట్లాడటంట్లేదు. వారిని తోటివారుగా గౌరవించడం లేదు. ఇలా తమిళనాడు, బాలీవుడ్, ఒక్కటేమిటి అన్ని భాషల్లోనూ చిత్రపరిశ్రమలోకి రావాలనుకున్న...వచ్చిన మహిళలు వివక్షను, వేధింపులను ఎదుర్కొంటున్నారు. నిజానికి పనిప్రదేశాల్లో అన్ని చోట్లా ఇదే దుస్థితి ఉంది. కాకపోతే చిత్రపరిశ్రమలో కాస్తా ఎక్కువగా ఉంటుందని చర్చించుకోవాల్సి వస్తోంది. తెలుగు సినిమా పరిశ్రమలో పేరున్న డాన్స్ మాస్టర్ జానీ మీద అతని అసిస్టెంట్ దాఖలు చేసిన లైంగిక వేధింపులు, దాడికి సంబంధించిన ఫిర్యాదు గురించిన చర్చ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో వందలాది మందిని కదిలించింది. అయ్యో జానీ మాస్టార్ అంటూ నీతులు వల్లిస్తున్నారు. ఆ అమ్మాయి సొంతంగా బతుకీడుద్దామనుకుంటున్న తరుణంలో కూడా వేధింపులకు పాల్పడ్డ జానీ తీరును ఖచ్చితంగా ఎండగట్టాల్సిందే. ఆమె ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే ..ఎందుకు ఫిర్యాదు చేసింది..ఇన్నాళ్లూ ఇష్టంతోనే అతడితో ఉంది కదా? ఆమెను ఎవరు వాడుకుంటున్నారు. అతని పట్ల అసూయతోనే ఈ ఫిర్యాదు చేయించారు అంటూ నస పెడుతున్న వారు నిజాలు ఆలోచన చేయాలి. ఇటువంటి వాదనలతో నిజాలను పక్కదారి పట్టించలేరు. సోషల్ మీడియా ఇదే వాస్తవమన్న అభిప్రాయాన్ని కలుగచేస్తోంది. తెలుగు సినిమా పెద్దలు కూడా నేరం రుజువయితేనే అతని మీద చర్యలు తీసుకోవాలి అంటూ ఆయనకి పరోక్షంగా మద్దతు కూడగడుతున్నారు. జానీ మాస్టర్ అలా చేయడని కొందరు వంతపాడుతున్నారు. ఎవరు ఎలాంటి వారన్నది ఇలా ఆరోపణలు యటకు వచ్చినప్పుడే కదా తెలిసేది. 2018లో శ్రీరెడ్డి, ఇతర కళాకారులు తెలుగు సినీ పరిశ్రమలోని పురుషాధిపత్య సంస్కృతినీ, లైంగిక దాడీనీ తమ నిరసనల ద్వారా అందరి ముందుకీ తెచ్చారు. అప్పుడు ఆమెను వెక్కిరించినవారు, ఈసడించుకున్న వారే ఎక్కువ. డ్రగ్స్‌తో పట్టుబడ్డప్పుడు కూడా ఇలాగే వాదిస్తున్నారు. కానీ నిజాలను ఒపపుకోరు. తమకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని బతుకుతున్నారు. దాని జోలకి ఎవరూ రావద్దని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పరిస్థితి ప్రకారం కొత్తవాళ్ళకి పని చేసే అవకాశం రావాలన్నా, లేక అసోసియేషన్ కార్డు పొందాలన్నా కోఆర్డినేటర్లపైనా, పైనున్న మగ మాస్టార్లపైనా ఆధార పడాలి. వారికి లొంగి ఉంటేనే అసలు పనిచేసే అవకాశాలు వస్తాయి. పరిశ్రమ వారి మాటే వింటుంది. అందుకే జానీమాస్టర్ లాంటి వారు దీనిని అలుసుగా తీసుకుని లొంగగదీసుకుంటున్నారని అర్థం అవుతోంది.తనకంటే 20ఏళ్ళు చిన్నదైన అమ్మాయి, అదీ మైనారిటీ తీరని వయసులో ఉన్న అమ్మాయి పట్ల ఓ మాస్టర్ వ్యవహరించిన తీరుపైన చర్చించాలి. పరిశ్రమలో నిలబడడానికి వచ్చిన జూనియర్‌ను ప్రోత్సహించాల్సింది పోయి..బ్లాక్‌మెయిల్ చేసి కామవాంఛ తీర్చుకునే దగుల్బాజీలను ఎండగట్టాల్సిందే. సినిమా పరిశ్రమలో అత్యధిక శాతం తనకి మద్దతు ఇవ్వదని, వ్యతిరేకంగా మాట్లాడతారని తెలిసి కూడా ఆమె ఫిర్యాదుకు వచ్చిందంటే జానీ మాస్టర్ ఆమెను ఎంత తీవ్రంగా నియంత్రిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆమెతో పాటు పని చేసే డాన్సర్లు, ఇతర సంఘాల్లో ఉండే అనేక మంది స్త్రీలు, ఇంకా చెప్పాలంటే పరిశ్రమలో దాదాపు అందరు స్త్రీలు కూడా ఇటువంటి పరిస్థితిలోనే ఉన్నారని మనం అనుకోవచ్చు. వాళ్ళు చెయ్యలేని ధైర్యం ఆమె చేసినందుకు అభినందించాలి. మాలీవుడ్ లాగా టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ లాంటిది రావాలేమో. అలాంటి పరిస్థితి తెచ్చుకునే దాకా తెలుగు పరిశ్రమ రాకుండా ఉంటే మంచిది. పరిశ్రమలో ఉన్న సినీ దిగ్గజాలు ఈ దుస్థితిపై చర్చించాలి. పరిశ్రమ గౌరవాన్ని కాపాడాలి. తమకు చెడ్డపేరు రాకుండా చూసుకోవాలి. నిజానికి చెప్పాలంటే ఇలాంటి దుస్థితి అన్ని పరిశ్రమల్లో ఉంది. ఎక్కడ ఉన్నా దానిని ఎదరించాల్సిందే. నిలదీయాల్సిందే. సమర్థించే వారిని నిగ్గదీయాల్సిందే. అప్పుడే భయం అన్నది పుట్టుకుని వస్తుంది.

## డీలిమిటేషన్ అన్యాయాలపై

# చర్చ మొదలవ్వాలి !

**హైదరాబాద్ :**



దేశ జనాభాకు అనుగుణంగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు ఎప్పుడో పెరగాల్సి ఉంది. కానీ ఈ సీట్లు పెరగడం లేదు. సరికదా కేంద్రంలో పాలన చేసిన పార్టీలన్నీ కాలయాపన చేస్తూ వచ్చాయి. సీట్లు పెరిగితే తమకు ఎక్కడ ముప్పు వస్తుందో అన్న ఆలోచనలో పాలక పార్టీలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన కత్తి మీద సాములాంటిది. ఇది ఎన్నో కీలక రాజకీయ పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంది. దీనికితోడు జనాభా కూడా పాపం పెరిగినట్లు పెరుగుతోంది. జనాభా కంట్రోల్ చేయడంలో కొన్ని రాష్ట్రాలు బాగా కృషి చేస్తుంటే..బీహార్, బెంగాల్ వంటి రాష్ట్రాలు అస్సలు పట్టించుకోవడం లేదు. అంతెందుకు గణాంకాల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. దక్షిణాదిలో జనాభా నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. ఈ క్రమంలో అక్కడ డీలిమిటేషన్ జరిగితే అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఇతర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా నియంత్రణలో కృషి చేస్తున్న తమకు అన్యాయం జరిగేలా ఉందని ఇటీవల తెలంగాణ మంత్రి కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాకుండా దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పంపిణీలో అన్యాయం జరుగుతుందని కూడా అన్నారు. నిజంగానే ఇది ఆలోచించాల్సిన విషయం. కేరళ లాంటి రాష్ట్రాలు అక్షరాస్యత,జనాభా నియంత్రణలో ముందున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే దేశ జనాభా 140 కోట్లకు చేరినందున వారికి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించే వారి సంఖ్య కూడా పెరగాలని కోరుకుంటున్నారు. అందుకే జనాభా ప్రాతిపదికన విభజించి 846 నియోజకవర్గాలు చేయాలన్న ఆలోచన ఉంది. అలా చేస్తే.. ఒక్క యూపీకే 143 లోక్ సభ సీట్లు వస్తాయి. మొత్తం దక్షిణాదికి 160 వరకూలోక్ సభ సీట్లు ఉంటాయి. అంటే... మొత్తం దక్షిణాది అంతాకూడా యూపీతో పోటీపడదన్న మాట. దీంతో పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోవడం ఖాయం అన్న ఆందోళన మరోవైపు వెన్నాడుతోంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నియోజకవర్గాల పునర్వి భజనకు జనాభాను ప్రాతిపదికగా తీసుకోకూడదని డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో జనాభాను నియంత్రిం చడంలోనే కాకుండా మానవ అభివృద్ధి సూచికల్లో కూడా దక్షిణాది రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. జనాభా లెక్కల ఆధారంగా చేసే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కత్తి దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతోంది. మహిళా రిజర్వేషన్‌బిల్లు ఆమోదించిన తరువాత జరిగే తొలి జనగణన తరువాత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి.. మహిళా రిజర్వేషన్‌లను అమలు జరుపుతామని లోక్‌సభలో కేంద్రం ప్రకటించింది. దీంతో.. మళ్లీ నియోజక వర్గాల పునర్విభజన అంశం తెరమీదకు వచ్చింది. జనాభానే ప్రాతిపదికగా తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని ఇప్పటికే అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఎంపీ స్థానాలకు 1971 నాటి జనగణన ప్రాతిపదిక. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు ప్రస్తుతం 129 లోక్‌సభ స్థానాలున్నాయి. జనాభా లెక్కలు తీసిన తర్వాత పునర్విభజనలో వీటి సంఖ్య 103కు పడిపోతుంది. ఉత్తరాదిలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్య పెరుగుతుంది. ప్రస్తుతం ఈ నాలుగు రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 174 కాగా పునర్విభజనతో వీటి సంఖ్య ఏకంగా 204 స్థానాలకు చేరుకుంటుంది. పశ్చిమబెంగాల్, ఒడిషా కూడా భారీగా నష్టపోతాయి. ప్రసుతం ఈ రెండు రాష్ట్రాలకు కలిపి 42 లోక్‌సభ స్థానాలుంటే.. కొత్తగా జరిగే పునర్విభజన తరువాత వాటి సంఖ్య 34కు పడిపోయే అవకాశం ఉంది. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు జరిపినందుకు దక్షిణాది రాష్ట్రాలు దారుణంగా నష్టపోతుండగా.. జనాభా నియంత్రణలో పూర్తిగా విఫల మై.. జనభా విస్ఫోటంతో నానా అవస్థలు పడుతున్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం లబ్ధి పొందడం దారుణం కాకా మరోటి కాదు. ఇదే విషయాన్ని కెటిఆర్ లెక్కలతో సహా విరించి..జరుగబోతున్న నష్టాన్ని ప్రజల ముందుంచారు. దక్షిణాది రాష్ట్రాల నేతలు కూడా ఇదే విషయంపై మండిపడుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకూడదని ఈ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజ నలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని హామీ ఇవ్వాలంటూ తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రధాని మోడీని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకు వచ్చిన సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన తరవాత అమలు చేయడం అని అందులో షరతు పెట్టింది. దీంతో ఈ నియోజకవర్గాల పునర్విభజన తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే దక్షిణాది పరిస్థితి ఏమిటన్నదానిపై చర్చలు ప్రారంభమయ్యాయి. దేశంలో జనాభా పెరిగిపోతోందని జనాభా నియంత్రణను మన ప్రభుత్వాలు చేపట్టాయి. జనాభాను నియంత్రించిన వారికి ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఉన్నాయి. ప్రజలు చిన్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా దక్షిణాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గింది. అభివృద్ధిలో ముందుకు వెళ్లింది. కానీ ఉత్తరాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గలేదు... అక్కడి ప్రజలు జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే.. నష్టపోయేది దక్షిణాది. లాభపడేది ఉత్తరాది. ఈ అన్యాయన్ని ఎలా సరిచేస్తారన్నదే ఇప్పుడు దేశం ముందున్న ప్రశ్న.

# పరస్పర విమర్శలకే నేతల ప్రాధాన్యం

**హైదరాబాద్ :**

ఎన్నికల్లో అన్ని అంశాలు పక్కకు పోతున్నాయి. దూషణల పర్వం విపరీతంగా ముందుకు పోతోంది. ఎంత ఎక్కువగా దూషిస్తే అంతగా పాపులారిటీ అన్న పంథాలో పార్టీలు, వాటి నేతలుముందుకు సాగుతున్నారు. రాజకీయాల్లో ఇలాంటి అవాంఛనీయ వ్యవహారాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాని మోడీ సైతం ఇదే పంథాలు సాగుతున్నారు. ఎపిలో జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరస్పర దూషణలు చేసుకోవడంతోనే ప్రచారాన్ని హైటెల్ చేస్తున్నారు. తెలంగాణలో కూడా ఇదే తరహా పరిస్థితి ఉంది. అధికార కాంగ్రెస్, విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పదేపదే విమర్శలతో కాలం గడుపుతున్నారు. సవాళ్లు విసరుతున్నారు. నిజానికి ప్రజలకు ఇవన్నీ అవసరం లేదు. ఏం చేస్తారో చెప్పాలి. ఏం చేశామో చెప్పాలి. ఎపినే తీసుకుంటే..రాష్ట్ర విభజన తరువాత 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మిగిలిన అంశాలను విస్మరించి కేవలం రాజధాని భూముల సమీకరణ, సింగపూర్ నమూనా తదితర అంశాలకే పరిమితమైంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచనలు చేయలేదు. 2019-2024 మధ్య పాలించిన వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 'బటన్ నొక్కుడు' పరిమితమై మిగిలిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేసింది. మౌలిక వసతులలో భాగంగా కనీసం రోడ్ల నిర్మాణం కూడ చేయలేదు. టిడిపి-జనసేన కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అభివృద్ధికి అవసరమైన అంశాలను తాము విస్మరించిన తీరును ప్రజలు గుర్తించకుండా ఉండటానికే ఎన్నికల ప్రచారంలో పరస్పర దూషణలు, వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నాయి. అభివృద్ధి అంశాలను ప్రస్తావించకుండా కేవలం సంక్షేమ అంశాలకే పరిమితమైనారు. అభివృద్ధి- సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే ఉద్దేశం మూడు ప్రాంతీయ పార్టీలకు లేకపోగా, మూడు పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అంటకాగటంపైనే దృష్టి సారించారు. మోడీ ముందు మోకరిల్లే రాజీకాయలకు పరిమితం అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన విధానాలు ప్రకటించలేక పోతున్నారు. మూడు ప్రాంతీయ పార్టీలు విస్మరించిన అంశాలపై వాటిని నిలదీయాల్సిన అవసరముంది.సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షల నుంచి ఉద్భవించి, తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడతాయి. తెలుగుదేశం పార్టీ 1982లో 'ఆంధ్రుల ఆత్మగౌరవం' నినాదంతో ఏర్పడింది. ఉమ్మడి ఎపిలో పార్టీ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జీవితాంతం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన అందించారు. కానీ పదవీచ్యుడుతు కావడంతో ఆయన ప్రతిభ పోయింది. చంద్రబాబు హయాంలో కొంత అభివృద్ధి సాగింది. కానీ జగన్ పాలనలో విడివడ్డ ఎపి అప్పులకుప్పగా మారింది. తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ముసుగేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసింది. 1980వ దశకంలో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వానగల కేందప్రభుత్వ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా ఎన్.టి.రామారావు, జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, మొదలగు నాయకులు సమావేశాలు జరిపి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పు తెచ్చి, రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా సర్కారియా కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. మోడీ అధికారంలోకి వచ్చాక నీతి ఆయోగ్ ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘాన్ని తొలగించారు. కానీ రాష్ట్రాలకు చేయూతనిచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకపోతే తాజా ఎన్నికల్లో కూడా అభివృద్ధి నినాదం వెనక్కి పోయింది. మూడు ప్రాంతీయ పార్టీల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించాయి. గత పదేళ్లుగా ప్రత్యేక హోదా, విభజన చట్ట హామీల అమలు, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, పోరాడి హక్కులను సాధించుకోవడానికి బదులు కేంద్రానికి సాగిలబడ్డాయి. భావితరాలకు అన్యాయం చేసేవిధంగా మూడు ప్రాంతీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలలో ఈ అంశాలు కనిపించలేదు. ప్రత్యేక హోదా గురించి మూడు ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో చేర్చలేదు.ప్రత్యేక హోదా వలన రాష్ట్రంలో పారిశ్రామిక రాయితీలు, పన్ను రాయితీలు లభించి పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ప్రత్యేక హోదా కోసం గత దశాబ్ద కాలంలో అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ వాటిని అణచివేయడానికే ప్రయత్నించారు. ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించటానికి ప్రయత్నించలేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదాను విస్మరించటం శోచనీయం.త దశాబ్ద కాలంలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. మూడు ప్రాంతీయ పార్టీలకు పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనపై స్పష్టమైన దృక్పథం లేదు. రాష్ట్రంలో ఐ.టి రంగం, ఫార్మా రంగం, టెక్స్‌టైల్స్, వ్యవసాయాధారిత పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. విశాఖపట్నంతో పాటు తిరుపతి, అనంతపురం, ప్రకాశం జిల్లాలో దొనకొండ, గన్నవరం తదితర ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న ఉద్యోగాలతో పాటు, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించాలి. పెద్ద సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలి. అనేక రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దు గురించి 2014-19 మధ్య తెలుగుదేశం, 2019-2024 మధ్య వైఎస్ఆర్ ప్రభుత్వం మాట తప్పాయి. ఇప్పుడు ఎన్నికల మ్యానిఫెస్టోలలో సిపిఎస్ గురించి చర్చిస్తామని చెప్పారు తప్పితే రద్దు చేస్తామని మూడు పార్టీలూ పేర్కొనలేదు. ఇక తెలంగాణలో ఇదే పరిస్తితి నెలకొంది. పరస్పర విమర్శలు చేసుకోవడంతోనే కాలం గడిపేస్తున్నారు. ఈ క్రమంలోప్రజలే దీనిని గుర్తించి ఓటేయాలి. చైతన్యం ప్రదర్శించాలి.

## పడగొట్టిన ప్రజాస్వామ్యం..
# తొడగొడుతోంది !



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగినందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల్ ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

# డిజిటల్ అరెస్ట్‌లు..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు ఆనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులత ోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు.

# ఓటీటీ హిట్.. ఆత్మావలోకనం



తారాగణం : రీతూ వర్మ, సూర్య వశిష్ట, సుబ్బరాజు, కోవై సరళ, సోనియా సింగ్, శివ కందుకూరి తదితరులు, దర్శకత్వం : బి.కిషోర్

కొందరంతే.. కంఫర్ట్ జోన్‌లోనే కాలం గడుపుతుంటారు. భూగోళం బద్దలైనా.. ఆ బాక్స్ దాటి బయటికి రారు. అలా.. ఇంటినే కంఫర్ట్ జోన్‌గా భావించి బతికే అమ్మాయి కథే.. 'దేవిక అండ్ డానీ'. అయితే, అనుకోని పరిస్థితుల్లో ధైర్యంగా మరో ప్రపంచంలోకి అడుగుపెట్టి.. తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటుంది.

కామెడీ, హారర్, రొమాంటిక్, భావోద్వేగ అంశాలతో మొత్తం ఏడు ఏపిసోడ్లుగా రూపొందిన తెలుగు వెబ్‌సిరీస్ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాపురం అనే పల్లెలో.. ఈ కథ మొదలవుతుంది. దేవిక (రీతూ వర్మ) ఓ పాఠశాలలో మ్యూజిక్ టీచర్‌గా పనిచేస్తుంటుంది. చాలా నెమ్మదస్తురాలు. ఇల్లే ప్రపంచం. జగన్నాథం అలియాస్ జగ్గీ (సుబ్బరాజు) చాలా పొసెసివ్‌గా ఉంటాడు. తన ప్రవర్తనతో దేవికతోపాటు చుట్టుపక్కల వారినీ ఇబ్బంది పెడుతుంటాడు. తండ్రి మాట జవదాటని దేవిక.. జగ్గీతో పెళ్లికి సిద్ధమవుతుంది. అదే సమయంలో.. ఊహించని విధంగా ఆమె జీవితంలోకి డానీ (సూర్య వశిష్ట) అనే ఒక అజ్ఞాతవ్యక్తి వస్తాడు. అనతి కాలంలోనే ఇద్దరిమధ్య అనుబంధం ఏర్పడుతుంది. జగ్గీ, డానీ.. ఇద్దరిలో ఎవరిని పెళ్లి చేసుకోవాలనే సందిగ్ధంలో పడిన దేవికకు.. మరో ట్విస్ట్ ఎదురవుతుంది. ఆ ట్విస్ట్ ఏంటి? దానివల్ల దేవిక జీవితంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయి? అసలు డానీ ఎవరు? అతని గతం ఏమిటి? అతను దేవికను ఏ సహాయం చేయమని కోరుతాడు? ఆ సహాయం చేసే క్రమంలో దేవికకు ఎదురైన సవాళ్లేంటి? వాటిని దాటుకొని.. దేవిక అనుకున్నది సాధించిందా? అనే ఆసక్తికర అంశాలతో ఈ సిరీస్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది.



# కథ వినగానే కన్నీళ్లొచ్చాయి!

'మ్యాడ్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును దక్కించుకుంది అనంతిక సనీల్‌కుమార్. ఈ భామకు నృత్యంతో పాటు బ్లాక్‌బెల్ట్‌లో కూడా ప్రవేశం ఉండటం విశేషం. ఆమె ప్రధాన పాత్రలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన '8వసంతాలు' చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. ఈ సందర్భంగా శనివారం అనంతిక విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. ఈ సినిమాలో తాను శుద్ధి అయోగ్య అనే రచయిత పాత్రలో కనిపిస్తానని, తనకుమార్షల్‌ఆర్ట్స్‌నేపథ్యం కూడా ఉంటుందని చెప్పింది. 'స్వచ్ఛమైన ప్రేమకథా చిత్రమిది. ఓ అందమైన ప్రేమ కథా చిత్రం చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ సినిమాతో కుదిరిం ది. ఈ కథ విన్నప్పుడే భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నా. నేను కోరుకున్న ప్రతీ అంశం ఈ కథలో ఉంది. ప్రేక్షకులకు ఓ జీవితాన్ని చూసిన అనుభూతి కలుగుతుంది. ఈ సినిమా కోసం నేను కళరి అనే ఫైట్ కూడా నేర్చు కున్నా' అని అనంతిక తెలిపింది. రాజకీయ నాయకురాలు కావాలన్నది తన ఆశయ మని, అందుకే న్యాయ విద్యను అభ్యసిస్తున్నానని, అయితే తనకు 40 ఏళ్లు వచ్చాకే పాలిటిక్స్‌లోకి అడుగుపెడతానని నవ్వుతూ సమాధానమిచ్చిందీ భామ.




# సీక్వెల్‌ను ఊహించలేను కాజోల్

బాలీవుడ్ ఐకానిక్ చిత్రం.. దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే! ఈ సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచన ఏమాత్రం లేదని అంటున్నది అగ్రతార కాజోల్. రాజ్-సిమ్రన్ కథను కొనసాగించకపోవడమే మంచిదని అంటున్నది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కాజోల్.. 'దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే' సినిమా సీక్వెల్‌పై తన అభిప్రాయాన్ని పంచుకున్నది. "డీడీఎల్‌జే-2ని ఊహించలేను. రైల్వే స్టేషన్ నుంచి రైలు బయల్దేరిన తర్వాత ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఎవరూ ఉత్సాహం చూపించడం లేదు. రాజ్-సిమ్రన్.. తమ పిల్లల డైపర్ల కోసం గొడవ పడటం కూడా చూడాలని అనుకోవడం లేదు. అందుకే.. మేము కూడా ఈ ఐకానిక్ సినిమాకు సీక్వెల్‌ను తీసుకురావాలని అనుకోవడం లేదు" అంటూ చెప్పుకొచ్చింది. "నిజానికి.. ఆ సినిమా క్లయిమాక్స్ అద్భుతంగా ఉంటుంది. ఆ ప్రేమజంట జీవితం ఎలా ఉంటుందో.. ప్రేక్షకుల ఊహకే వదిలేశాడు దర్శకుడు. ప్రేక్షకులు కూడా.. వాళ్లు ఎప్పటికీ సంతోషంగా జీవిస్తారనే కోరుకుంటారు" అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఇక తాను షారుక్‌తో కలిసి నటించిన మరో బ్లాక్‌బస్టర్ సినిమా.. 'కుచ్ కుచ్ హోతా హై' సీక్వెల్‌పైనా స్పందించింది. "ఆకాలం వేరు. ప్రజలంతా శాశ్వతమైన ప్రేమను నమ్మిన యుగం అది. నేటికాలంలో అలాంటి సినిమాను తిరిగి సృష్టించడం చాలా కష్టం" అని చెప్పింది. షారుక్ ఖాన్ %-% కాజోల్ జంటగా 1995లో వచ్చిన దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే సినిమా.. బాలీవుడ్ ఎవర్‌గ్రీన్ లవ్‌స్టోరీల్లో ఒకటిగా నిలిచింది. రన్నింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. 1995 అక్టోబర్ 20న విడుదలైన ఈ చిత్రం.. ముంబైలోని 'మరాఠా మందిర్ థియేటర్'లో ఇప్పటికీ ప్రదర్శితమవుతూనే ఉండటం విశేషం! ప్రఖ్యాత దర్శక నిర్మాత యశ్ చోప్రా తనయుడు ఆదిత్య చోప్రా ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఇక కాజోల్ సినిమాల విషయానికి వస్తే.. ఆమె నటించిన హర్రర్ చిత్రం 'మా' విడుదలకు సిద్ధంగా ఉంది. విశాల్ ఫురియా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్‌గుప్తా, ఖేరిన్ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బాధ్యతలు.. భావోద్వేగాలు!

భారతీయ సినీచరిత్రలో కరణ్ జోహార్‌ది ప్రత్యేక స్థానం. దర్శకుడిగా, నటుడిగా, నిర్మాతగా,



వ్యాఖ్యాతగా ఆయన ప్రస్థానం అసామాన్యం. 'తండ్రి'గానూ.. ఆయన ప్రయాణం ఎంతో విభిన్నం. సరోగసి ద్వారా కవలలకు జన్మనిచ్చిన కరణ్.. 'ఫాదర్స్‌డే' సందర్భంగా తన పాడ్‌కాస్ట్‌లో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాడు. ఆధునిక పేరెంటింగ్, కుటుంబ వ్యవస్థ, పిల్లలను పెంచడంలో ఉండే బాధ్యతలు, భావోద్వేగాలను ఈ సింగిల్ ఫాదర్ తన అభిమానులతో పంచుకున్నాడు. తన కవలలు యష్-రూహి.. తాము ఎలా పుట్టామని అడిగితే.. 'మీరు నాన్న గుండెలోంచి వచ్చారు' అని కవితాత్మకంగా చెబుతాడట. అయితే, వాళ్లు పెద్దయ్యాక ఈ సమాధానం సరిపోదనీ, వాళ్లు ఈ ప్రపంచంలోకి ఎలా వచ్చారో, సమయం వచ్చినప్పుడు తప్పకుండా చెబుతానని అంటున్నాడు. పేరెంటింగ్ అంటే నిజం చెప్పడం.. నిజాయతీగా ఉండటం అంటున్నాడు. ఇక పిల్లలను తన తల్లి సంరక్షణలో పెంచడం.. తన జీవితంలో తీసుకున్న అత్యుత్తమ నిర్ణయమని చెబుతున్నాడు. "ఒంటరి తండ్రిగా కవలలను పెంచడం అంత సులభం కాదు. కానీ, వారిని మా అమ్మ దగ్గర పెంచడం నా జీవితంలో నేను తీసుకున్న ఉత్తమ నిర్ణయం" అని కరణ్ జోహార్ చెప్పుకొచ్చాడు. ఇక కుటుంబ వ్యవస్థ గురించి తన అభిప్రాయాలను పంచుకుంటూ.. "అందరూ పరిపూర్ణ కుటుంబంలోనే పుట్టలేరు. కానీ, కొందరు అదృష్టవంతులు మాత్రమే సంపూర్ణ కుటుంబాన్ని నిర్మించుకుంటారు. నేనుకూడా అలాంటి అదృష్టవంతుణ్నే అని భావిస్తున్నా! గౌరీ ఖాన్, ఫరాఖాన్, నేహా ధూపియా, శ్వేతా బచ్చన్, కాజల్ ఆనంద్.. ఇలా నా స్నేహితులంతా నా కుటుంబసభ్యులే! నాకు తోబుట్టువులు లేరు. వీళ్లే నాకు దొరికిన తోబుట్టువులు!" అంటూ భావోద్వేగానికి గురయ్యాడు. తన పిల్లలకు 'తల్లి ప్రేమ'కు దూరంగా ఉంటున్నామనే ఊహకూడా రాదనీ, వారిపై తన తల్లితోపాటు తన మిత్రబృందం కూడా అంతులేని ప్రేమను కురిపిస్తుందని అంటున్నాడు. ఇక సినిమాల విషయానికి వస్తే.. బీటౌన్‌కు సరికొత్త ప్రేమకథా చిత్రాలను పరిచయం చేశాడు కరణ్. షారుక్ ఖాన్, కాజల్ జంటగా.. 1998లో వచ్చిన 'కుచ్ కుచ్ హోతా హై' దర్శకుడిగా కరణ్ మొదటి సినిమా. ఆ తర్వాత కభీ ఖుషి కభీ గమ్, మై నేమ్‌ఈజ్ ఖాన్, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్, బాంబే టాకీస్, ఘోస్ట్ స్టోరీస్ వంటి అనేక విజయవంతమైన చిత్రాలను ఆయన తెరకెక్కించాడు.